నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 20-6-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 269 | పేజీలు: 4 | వెల: రూ.1/-

హెచ్‌సీఏ అధ్యక్షుడు అజారుద్దీన్ కీలక నిర్ణయం

హైదరాబాద్ , జూన్ 19:హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు మహమ్మద్ అజారుద్దీన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాల నుంచి ఆరుగురు సభ్యులను హెచ్‌సీఏలో నియమించారు. రాష్ట్రంలో క్రికెట్ క్రీడను మరింత విస్తరించేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ చర్యలు చేపట్టింది. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా హెచ్‌సీఏ సభ్యుల సంఖ్యను సైతం పెంచి, అన్ని జిల్లాల్లో యువ క్రీడాకారులను ప్రోత్సాహించనుంది.

దీనిలో భాగంగానే పలు కొత్త జిల్లాలకు సంఘంలో సభ్యత్వం కల్పించారు. జిల్లా కోటాలో వాల శరత్ చంద్ర(మంచిర్యాల), మఠం భిక్షపతి(సంగారెడ్డి), బుద్దుల శ్రవన్ రెడ్డి(వికారాబాద్), దాదన్నగారి సందీప్ కుమార్(కామారెడ్డి), దావ సురేష్(జగిత్యాల), కల్కుంట్ల మల్లికార్జున్(సిద్దిపేట)లను హెచ్‌సీఏ ఏజీఎంలో సభ్యులుగా చేరుస్తున్నట్లు అధ్యక్షుడు అజారుద్దీన్ ప్రకటించారు.

వీరిని వలు జిల్లాల అడ్‌హాక్ కార్యదర్శులుగా నియమిస్తూ హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. నూతన అడ్‌హాక్ కార్యదర్శులు, సొసైటీస్ చట్టం ప్రకారం సంబంధిత జిల్లా క్రికెట్ అసోసియేషన్‌లను, ఎగ్జిక్యూటివ్ కమిటీలను నియమించనున్నారని అసోసియేషన్ ప్రకటించింది. తద్వారా మారుమూల ప్రాంతాల యువతకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, నైపుణ్యాలను పెంపొందించనున్నట్లు అజారుద్దీన్ తెలిపారు.

స్విస్ బ్యాంకుల్లో 20 వేల కోట్ల నల్లధనం.. ఖండించిన కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ

న్యూఢిల్లీ, జూన్ 19: స్విస్ బ్యాంకుల్లో భారతీయులు దాచిన నల్లధనం గత ఏడాది సుమారు 20 వేల కోట్లకు పెరిగినట్లు వచ్చిన వార్తలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఖండించింది. భారతీయులు స్విస్ బ్యాంకుల్లో గత 13 ఏళ్లతో పోలిస్తే రికార్డు స్థాయిలో డిపాజిట్లు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలను కూడా కేంద్రం ఖండించింది. 2019లో 6625 కోట్లుగా ఉన్న భారతీయుల నిధులు.. గత ఏడాది అమాంతంగా 20 వేల కోట్లకు చేరినట్లు ఓ మీడియా కథనం పేర్కొన్నది. ఆ వార్తను కేంద్ర ఆర్థిక మంత్రి కార్యాలయం ఖండించింది. స్విస్ నేషనల్ బ్యాంక్‌కు వివిధ స్విస్ బ్యాంకులు సమర్పించిన మొత్తం ఫిగర్‌ను తప్పుగా చిత్రీకరించినట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. అది కేవలం స్విట్జర్లాండ్‌లో దాచుకున్న భారతీయుల సొమ్ము కాదు అన్నది. 2019 నుంచి స్విస్ బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గినట్లు కేంద్ర ఆర్థిక శాఖ చెప్పింది. అయితే స్విస్ బ్యాంకుల నుంచి భారతీయ కస్టమర్ల వివరాలను సేకరిస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యాలయం పేర్కొన్నది. డిపాజిట్లు సగం తగ్గినట్లు చెప్పిన ప్రభుత్వం.. ఎంత అమౌంట్ అన్న విషయాన్ని స్పష్టం చేయలేదు.

రాష్ట్రంలో లాక్‌డౌన్ ఎత్తివేత

హైదరాబాద్ , జూన్ 19: రాష్ట్రంలో లాక్‌డౌన్‌ను పూర్తిగా ఎత్తివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మధ్యాహ్నం సమావేశమైన రాష్ట్ర కేబినెట్ ఈ మేరకు నిర్ణయించింది. రాష్ట్రంలో కరోనా కేసుల సంఖ్య, పాజిటివిటీ రేటు గణనీయంగా తగ్గిందని, కరోనా పూర్తి నియంత్రణలోకి వచ్చిందని వైద్యశాఖ అధికారులు అందించిన నివేదికలను పరిశీలించిన కేబినెట్ ఈ మేరకు లాక్ డౌన్ ను ఎత్తివేయాలని నిర్ణయం తీసుకున్నది. లాక్ డౌన్ సందర్భంగా విధించిన అన్ని రకాల నిబంధనలను పూర్తిస్థాయిలో ఎత్తివేయాలని అన్ని శాఖల అధికారులను మంత్రివర్గం ఆదేశించింది.

దేశవ్యాప్తంగానే కాకుండా, పొరుగు రాష్ట్రాల్లో కూడా కరోనా నియంత్రణలోకి వస్తున్న విషయాన్ని కేబినెట్ పరిశీలించింది. తెలంగాణలో ఇతర రాష్ట్రాలకంటే వేగంగా కరోనా నియంత్రణలోకి వచ్చిందని అధికారులు అందించిన నివేదికల ఆధారంగా కేబినెట్ నిర్ధారించింది. ఈ మేరకు జూన్ 19 వరకు అమల్లో ఉన్న లాక్ డౌన్‌ను రేపటి నుంచి (జూన్ 20) సంపూర్ణంగా ఎత్తివేయాలని కేబినెట్ నిర్ణయించింది.

జులై 1 నుంచి విద్యా సంస్థలు ప్రారంభం

కరోనా తీవ్రత తగ్గుముఖం, లాక్‌డౌన్ ఎత్తివేతతో అన్ని కేటగిరీల విద్యా సంస్థలను పూర్తిస్థాయి సన్నద్ధతతో జూలై 1 నుంచి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. శనివారం సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం ఈ మేరకు విద్యాశాఖను ఆదేశించింది. ప్రజా జీవనం, సామాన్యుల బతుకు దెరువు దెబ్బతినొద్దనే ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రజల సహకారం కావాలని కేబినెట్ కోరింది. లాక్ డౌన్ ఎత్తివేసినంత మాత్రాన కరోనా విషయంలో నిర్లక్ష్యం తగదంది.

తప్పనిసరిగా మాస్క్ ధరించడం, భౌతిక దూరాన్ని పాటించడం, శానిటైజర్ ఉపయోగించడం.. తదితర కరోనా స్వీయ నియంత్రణ విధానాలను విధిగా పాటించాలంది. అందుకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలను అనుసరించాలని కేబినెట్ స్పష్టం చేసింది. కరోనా పూర్తిస్థాయి నియంత్రణకు ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని కేబినెట్ కోరింది.

హరితహారంతో పెరిగిన అడవుల శాతం

రంగారెడ్డి, జూన్ 19: సీఎం కేసీఆర్ కృషితో చేపట్టిన హరితహారంతో తెలంగాణలో అడవుల శాతం పెరిగిందని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. హరితహారంపై కలెక్టరేట్ నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..జిల్లాలో 7 వ విడత హరితహారంలో భాగంగా 70 లక్షల మొక్కలు నాటాలన్నారు.

అలాగే లక్ష్యం మేరకు మొక్కలు నాటి వాటిని కాడాలని అధికారులు అధికారులను ఆదేశించారు.

హరితహారాన్ని విజయవంతం చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు.

ఖాళీ స్థలాలు, రోడ్లకు ఇరువైపులా అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలన్నారు. పట్టణాల్లో కూడా ప్రకృతి వనాలు ఏర్పాటు చేయాలి. నర్సరీ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

గ్రామ స్థాయిలో వార్డు సభ్యుల నుంచి ,సర్పంచ్ ల వరకు, కౌన్సిలర్ల నుంచి చైర్మన్ ల వరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని మంత్రి పేర్కొన్నారు.

కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ , జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి ,చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కలెక్టర్ అమోయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ ప్రతీక్ జైన్ తదితరులు పాల్గొన్నారు

2025 నాటికి రోడ్డు ప్రమాదాలను 50 శాతం తగ్గించాలి : నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, జూన్ 19:రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కేంద్ర రోడ్డు రవాణా శాఖ అనేక చర్యలు చేపట్టింది. ఈ చర్యలు ఖచ్చితంగా అమలు జరిగితే వచ్చే మూడేండ్లలో భారతదేశంలో రోడ్డు ప్రమాదాల రేటు 50శాతం తగ్గుతుందని కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా రోడ్డు నిర్మాణ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. రోడ్ల నాణ్యత , భద్రతా చర్యలను మెరుగుపరచడం ద్వారా 2024 లోపు రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించాలని రోడ్డు రవాణా ,రహదారుల శాఖ లక్ష్యంగా పెట్టుకున్నది.

2030 నాటికి రహదారి భద్రతా చర్యలను పూర్తిగా అమలు చేయడమే తమ లక్ష్యమని నితిన్ గడ్కరీ తెలిపారు. కేంద్ర రవాణాశాఖ ఇప్పటికే దీనికోసం చాలా వరకు కొత్త సంస్కరణ చర్యలు తీసుకుని వాటిని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. పారిశ్రామిక సంస్థ ఫిక్కీ నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో నితిన్ గడ్కరీ రహదారి భద్రతా చర్యల గురించి ప్రస్తావించారు.

బాక్సర్ నిక్కత్ జరీన్‌ను అభినందించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ , జూన్ 19: రాష్ట్రానికి చెందిన ప్రముఖ బాక్సర్ నిక్కత్ జరీన్ ను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభినందించారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన నిక్కత్ జరీన్ ప్రతిభను గుర్తించిన బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఆఫీసర్‌గా ఉద్యోగం కల్పించింది.

ఈరోజు హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవితను జరీన్ తల్లిదండ్రులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నిక్కత్ జరీన్ ను అభినందించిన ఎమ్మెల్సీ కవిత భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఎంతో కష్టపడి బాక్సింగ్‌లో ప్రపంచస్థాయికి ఎదిగిన నిక్కత్ జరీన్ యువతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

అంతేకాదు నిక్కత్ జరీన్ ను క్రీడలవైపు ప్రోత్సాహించిన తల్లిదండ్రులు పర్వీన్, జమీల్ లను సైతం ఎమ్మెల్సీ ప్రశంసించారు.

కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, సాట్స్ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని కలిసిన మోతె గంగారెడ్డి

హైదరాబాద్ , జూన్ 19: తెలంగాణ రాష్ట్రంలోని లేబర్స్(బీనినీతీణజీనితిబవట లినీతీనవతీబ) సమస్యల మీద అధ్యయనం చేసి, కార్మికుల బాగు కోసం ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వడానికి, వారి సంక్షేమం కోసం ప్రత్యేక పాలసీని తయారు చేయడానికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర లేబర్స్ సోషల్ సెక్యూరిటీ బోర్డును ఏర్పరిచింది. ఆ బోర్డు మెంబర్‌గా ఉద్యమకారుడు, నిజామాబాద్ జిల్లా మోతె గ్రామానికి చెందిన, మోతె గంగారెడ్డి ని నియమించారు. ఈ క్రమంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని గంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తనను బోర్డు మెంబర్‌గా నియమించినందుకు మంత్రికి గంగారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర లేబర్స్ సోషల్ సెక్యూరిటీ బోర్డు పదవీ కాలం మూడు సంవత్సరాలు . ఐఏఎస్ అధికారులు, పారిశామికవేత్తలు, సామాజికవేత్తలు ఉన్న ఈ బోర్డులో.. తెలంగాణ రాష్ట్రంలోని పౌర సమాజం నుంచి ప్రభుత్వంచే నియమింపబడిన ముగ్గురు సభ్యుల్లో గంగారెడ్డి ఒకరు .

ఈ బోర్డు తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది అసంఘటిత కార్మికుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం, వారి ఆరోగ్యనీ విషయంలో, ఇన్సూరెన్స్ విషయంలో, రేషన్ , గృహ సౌకర్యం విషయంలో, వారి పిల్లల చదువు విషయంలో, పని కల్పించిన కంపెనీల నుండి సరియగు జీత భత్యాల విషయంలో తగు చూచనలు చేస్తుంది . వారి సంక్షేమం విషయంలో ఓ పక్కా పాలసీ రూపొందించడంలో.. ఇలా అనేక విషయాల్లో, వాస్తవ పరిస్థితులు అధ్యయనం చేసి ప్రభుత్వానికి సూచనలు, సలహాలు అందజేస్తుంది.

యూపీ బీజేపీ ఉపాధ్యక్షుడిగా మోదీ అనుచరుడు ఏకే శర్మ

లక్నో,జూన్ 19: ప్రధాని నరేంద్ర మోదీ అనుచరుడు, మాజీ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ శర్మను ఉత్తర ప్రదేశ్ బీజేపీ ఉపాధ్యక్షుడ్ని చేశారు. తూర్పు యూపీ జిల్లా మౌకు చెందిన ఆయన శాసన మండలిలో సభ్యుడు కూడా. కరోనా నియంత్రణలో విఫలమయ్యారన్న విమర్శలతో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, మంత్రి వర్గం మార్పుపై ఇటీవల ఊహాగానాలు వచ్చాయి. ఏకే శర్మను యూపీ మంత్రిగా చేయవచ్చన్న టాక్ వినిపించింది. కాగా, వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏకే శర్మను ఆ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు తెలుస్తున్నది. ఈ ఏడాది జనవరిలో బీజేపీలో చేరిన ఆయన ప్రధాని మోదీ నియోజకవర్గమైన వారణాసిలో కరోనా నియంత్రణ చర్యలను పర్యవేక్షించారు.

6 అమరవీరుల కుటుంబాలకు కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా: సిసోడియా

న్యూఢిల్లీ, జూన్ 19:ఆరు అమరవీరుల కుటుంబాలకు ఢిల్లీ ప్రభుత్వం కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. దేశానికి సేవ చేస్తూ అమరవీరులైన సైనికుల కుటుంబాలకు ఢిల్లీ ప్రభుత్వం అండగా ఉంటున్నదని డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా తెలిపారు. అరవింద్ కేజ్రీవాల్ అధికారంలోకి వచ్చిన వెంటనే, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులు, పోలీసు సిబ్బంది కుటుంబాలకు కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని గుర్తు చేశారు. ప్రియమైన వ్యక్తి అమరవీరుడైనప్పుడు ఒక కుటుంబం అనుభవించే బాధ తీర్చలేనిదన్నారు. అయితే ఈ ఆర్థిక సహాయం బాధిత కుటుంబం గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు సహాయపడుతుందని సిసోడియా అన్నారు. విధి నిర్వహణలో అమరులైన ఢిల్లీ పోలీస్‌కు చెందిన ఏసీపీ సంకేత్ కౌశిక్, కానిస్టేబుల్ వికాస్ కుమార్, భారత వైమానిక దళానికి చెందిన ఎన్‌సీ (ఈ) రాజేష్ కుమార్, ఫ్లైట్ లెఫ్టినెంట్ సునీత్ మొహంతి, స్క్వాడ్రన్ లీడర్ మీట్ కుమార్‌తోపాటు సివిల్ డిఫెన్స్‌కు చెందిన ప్రవీష్ కుమార్ కుటుంబాలకు ఈ మేరకు ఆర్థిక సహాయం అందిస్తామని వెల్లడించారు.

పోయిన ఎస్బీఐ డెబిట్ కార్డు రీప్లేస్‌మెంట్ ఇలా..!

ముంబై, జూన్ 19:: దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) తన ఖాతాదారులకు పలు సేవలు అందించేందుకు సిద్ధమైంది. ఖాతాదారుల ఇంటి వద్దకే పలు రకాల సేవలు అందిస్తున్నది. ఇంటి వద్దే క్షేమంగా ఉండండి ((గాబిజీఎ ఊనీఎవ-గాబిజీఎ గాజీటవ)) అని పేర్కొంటూ అత్యవసర సేవల కోసం బ్యాంకుకు రానవసరం లేకుండానే సేవలందిస్తామంటున్నది.

ఇందులో భాగంగానే ఏటీఎం కమ్ డెబిట్ కార్డు పోతే బ్యాంకు శాఖకు రావాల్సిన అవసరం లేదని ఎస్బీఐ వెల్లడించింది. పాత కార్డును బ్లాక్ చేయడంతోపాటు కొత్త డెబిట్ కార్డును కూడా ఫోన్ ద్వారానే పొందవచ్చని పేర్కొంటున్నది. ఎస్బీఐ ఖాతాదారులు తమ డెబిట్ కార్డును పోగొట్టుకున్నట్లు గుర్తిస్తే ఆందోళనకు గురికానవసరం లేదు. ఫోన్ కాల్ ద్వారా వెంటనే కార్డును బ్లాక్ చేయవచ్చు. ఇందుకోసం ఎస్బీఐ రెండు టోల్‌ఫ్రీ నబర్లను కేటాయించింది. 1 800-112-211, 1800-425-3800 అనే నంబర్లలో ఏదో ఒక ఫోన్ నంబర్‌కు కాల్ చేయాలి.

ఖాతాదారులకు అత్యవసర బ్యాంకింగ్ సేవలు అందించడం కోసం ఈ రెండు టోల్ ఫ్రీ నంబర్లను అందుబాటులోకి తెచ్చినట్లు ఎస్‌బీఐ వెల్లడించింది. ఒకవేళ డెబిట్ కార్డు పోయినా, ఏటీఎం వద్ద గానీ, మరెక్కడైనా మర్చిపోయినా ఈ టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలి. బ్లాక్ చేయడం కోసం ఎస్బీఐ నెట్ బ్యాకింగ్ వంటి ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఇతర ఆప్షన్లతో పోలిస్తే ఫోన్ ద్వారా పోగొట్టుకున్న డెబిట్ కార్డు బ్లాక్ చేసేందుకు పట్టే టైం చాలా తక్కువ. అలాగే డెబిట్/క్రెడిట్ కార్డు పిన్ జనరేషన్, బ్యాలెన్స్ తెలుసుకోవడం, చివరి ఐదు లావాదేవీల సమాచారం తెలుసుకోవచ్చు. ఈ సమాచారాన్ని ఎస్సెమ్మెస్‌ల రూపంలో పొందడానికి కూడా ఈ టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేయొచ్చని ఎస్బీఐ వెల్లడించింది. 1800 112 211 నంబర్‌కు ఫోన్ చేసి ఎస్బీఐ కార్డ్ బ్లాక్ చేయాలంటే 2 నంబర్ ప్రెస్ చేయాలి. కార్డు చివరి ఐదు నంబర్లు ఎంటర్ చేస్తే సదరు డెబిట్ లేదా క్రెడిట్ కార్డు బ్లాక్ అవుతుంది. ఎస్బీఐ డెబిట్ కార్డు విజయవంతం అయినట్లు ధ్రువీకరిస్తూ మీ రిజిస్టర్డ్ మొబైల్ ఫోన్ నంబర్‌కు ఎస్సెమ్మెస్ వస్తుంది. కొత్త ఎస్బీఐ ఏటీఎం కార్డును పొందాలంటే బఎతిఇ జీతీట. ఇ నీఎ వెబ్‌సైట్‌లోకి వెళ్లి.. రిక్వెస్ట్ ఆప్షన్ నొక్కాలి. అటుపై రీ ఇష్యూ/ రీ ప్లేస్ కార్డు అని నొక్కాలి. అటుపై కార్డ్ నంబర్ ఎంపిక చేసి.. సబ్‌మిట్ ఆప్షన్ నొక్కితే సరి. ఎస్బీఐ మొబైల్ యాప్‌లోకి వెళ్లే మెనూ ట్యాబ్ మీద ఎడమ వైపు టాప్ పద్ద సర్వీస్ రిక్వెస్ట్ నొక్కాలి. రీ ఇష్యూ/రీప్లేస్ కార్డు.. టాప్ చేయాలి. తర్వాత కార్డ్ నంబర్ ఎంపిక చేసిన సబ్‌మిట్ చేయాలి. ఎస్బీఐకార్డ్ డాట్ కామ్ లేదా ఈ-మెయిల్ ద్వారా దరఖాస్తు చేయొచ్చు. 18004253800 అనే హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి కొత్త డెబిట్ కార్డు పొందొచ్చు.

డబుల్ రోడ్ల మంజూరు చేయాలని మంత్రి వేములకు వినతి

హైదరాబాద్ , జూన్ 19: వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలంలోని తాండ్రియాల్ గ్రామం నుంచి గోవిందారం వరకు, కథలాపూర్ నుంచి చింతకుంట మీదుగా భూషణరావు పేటకు డబుల్ రోడ్లు మంజూరు చేయాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి వినతిపత్రం అందించారు.

వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ రాసిన లేఖను రోడ్లు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డికి మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, కథలాపూర్ మండలానికి సంబంధించిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కలిసి అందజేశారు. ఈ రోడ్లు పూర్తి అయితే ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగవుతుంది అని తెలిపారు. వారి ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన మంత్రి.. త్వరలో వీటి నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి గణేష్, ఎంపీటీసీలు బొడ్డు బాలు, గంధ్ర కిరణ్ రావు, బాధినేని రమేష్, కొండ ఆంజనేయులు, గసికంటి లత వేణు, మ్యాధరి గంగా రాజం, సర్పంచ్‌లు ఎంజీ రెడ్డి, గడిల గంగా ప్రసాద్, గోపు శ్రీను, గజ్జెల స్వామి, గండ్ల వీణ స్వామి, పిడుగు లత తిరుపతి రెడ్డి, కొలి వసంత నరేందర్ రెడ్డి, దారవత్ సరోజ సీతారాం నాయక్, పోతు సింధూజ శేఖర్, ప్రతాప్, శేఖర్, గోపు శ్రీను, లావుడ్య సరిత రవి నాయక్, కో ఆప్షన్ సభ్యులు ఎండీ రఫీ, సింగిల్ విండో చైర్మన్‌లు దాసరి గంగాధర్, చుక్క దేవరజం ఉన్నారు.

చరిత్రలో నేటినిజం

కం॥ వందనములు సేయుచుచు....
"చందాల"కులమున్నిలిపి చదివిన కవితల
నందున "కేశవ దాసుని
సుందర కృతి మదిని గొలుతు మానిత శీలన్॥

(జూన్ 20 తొలి సినిమా కవి చందాల కేశవదాసు జయంతి...)

-రాధశ్రీ
సెల్: 9494481210

ప్రముఖ అథ్లెట్ శ్రీ మిల్కాసింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జూన్ 19:ప్రముఖ అథ్లెట్ శ్రీ మిల్కాసింగ్ మృతి పట్ల ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శ్రీ మిల్కాసింగ్ ను గొప్ప క్రీడాకారుడిగా అభివర్ణించిన ప్రధానమంత్రి దేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేసి భారత ప్రజల హృదయాలలో ఆయన సుస్థిర స్థానం సంపాదించారని అన్నారు.

మిల్కా సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ శ్రీ నరేంద్రమోడీ ట్వీట్ చేశారు. ' శ్రీ మిల్కాసింగ్ మృతితో భారతదేశం ఒక గొప్ప క్రీడాకారుడుని కోల్పోయింది. ఆయన భారతదేశానికి క్రీడారంగంలో ఎనలేని సేవలను అందించి దేశ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు. తన వ్యక్తిత్వంతో ఆయన లక్షలాది మంది భారతీయులకు స్ఫూర్తిగా నిలిచారు. ఆయన మృతి నన్ను తీవ్రగ్రాంతికి గురిచేసింది.

కొన్ని రోజుల ముందే నేను శ్రీ మిల్కా సింగ్ తో మాట్లాడాను. ఆయనతో ఇది నా చివరి సంభాషణ అవుతుందని అనుకోలేదు. అనేకమంది ఔత్సాహిక అథ్లెట్లు ఆయన నుంచి స్ఫూర్తి పొందుతారు. ఆయన కుటుంబ సభ్యులు, ప్రపంచవ్యాపితంగా ఉన్న ఆయన అభిమానులకు నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను.' అని శ్రీ నరేంద్ర మోడీ తన ట్వీట్లలో పేర్కొన్నారు.

ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో వరుసగా 3200, 4000, 4200, 5600 మెట్రిక్ టన్నుల ఎల్ఎంఓలను పంపిణీ చేశాయి

న్యూఢిల్లీ, జూన్ 19:వివిధ రకాల అవాంతరాలను అధిగమించి, సరికొత్త పరిష్కారాలను కనుగొనే భారతీయ రైల్వే దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్‌ను (ఎల్ఎంఓ) పంపిణీ చేయడం ద్వారా ఉపశమనం కలిగించే తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. మన జాతికి సేవలందించే క్రమంలో భారతీయ రైల్వే ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు 32000 మెట్రిక్ టన్నుల లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్‌ను (ఎల్ఎంఓ) డెలివరీ చేసి అరుదైన మైలురాయిని దాటాయి. ఇప్పటివరకు, భారత రైల్వే 1834కి పైగా ట్యాంకర్లలో దాదాపు 32095 మెట్రిక్ టన్నుల ఎల్ఎంఓను దేశంలోని వివిధ రాష్ట్రాలకు పంపిణీ చేసింది. 444 ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు ఇప్పటి వరకు తమ ప్రయాణాన్ని పూర్తి చేసి వివిధ రాష్ట్రాలకు తగు ఉపశమనం కలిగించడం గమనార్హం. ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు 17,700 మెట్రిక్ టన్నుల లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్‌ను (ఎల్ఎంఓ) దేశంలోని వివిధ దక్షిణాది రాష్ట్రాలకు పంపిణీ చేశాయి.

ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో వరుసగా 3200, 4000, 4200 మరియు 5600 మెట్రిక్ టన్నుల ఎల్ఎంఓలను పంపిణీ చేశాయి. ఈ విడుదల సమయానికి దాదాపు 14 లోడ్ చేసిన ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు 14 ట్యాంకర్లలో 258 మెట్రిక్ టన్నుల ఎల్ఎమ్ఓతో నడుస్తున్నాయి.

ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ రైలులు తమ డెలివరీలను 55 రోజుల కిందట ఏప్రిల్ 24న మహారాష్ట్రలో 126 మెట్రిక్ టన్నుల లోడ్‌తో ప్రారంభించాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల అభ్యర్థనల మేరకు సాధ్యమైనంత తక్కువ సమయంలో గరష్ట స్థాయిలో ఎక్కువ ఎల్ఎంఓను అందించడానికి భారత రైల్వే ప్రయత్నాలను సాగిస్తోంది.

భారత రైల్వే ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో ఉత్తరాఖండ్, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, హర్యానా, తెలంగాణ, పంజాబ్, కేరళ, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్,అస్సాం రాష్ట్రాలకు ఆక్సిజన్ ఉపశమనం కలిగించాయి. ఈ విడుదల సమయం వరకు ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌ల ద్వారా మహారాష్ట్రకు 614 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్, ఉత్తర ప్రదేశ్‌కు దాదాపు 3797 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్‌కు 656 మెట్రిక్ టన్నులు, ఢిల్లీకి 5722 మెట్రిక్ టన్నులు, హర్యానాకు 2354 మెట్రిక్ టన్నులు, రాజస్థాన్‌కు 98 మెట్రిక్ టన్నులు, కర్ణాటక రాష్ట్రంకు 4227 మెట్రిక్ టన్నులు, ఉత్తరాఖండ్‌కు 320 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 5674 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్‌కు 4037 మెట్రిక్ టన్నులు, పంజాబ్‌కు 225 మెట్రిక్ టన్నులు, కేరళకు 513 మెట్రిక్ టన్నులు, తెలంగాణకు 3255 మెట్రిక్ టన్నులు, జార్ఖండ్ కు 38 మెట్రిక్ టన్నులు, అస్సాంకు 560 మెట్రిక్ టన్నుల మేర ప్రాణ వాయువును రవాణా చేయడం జరిగింది.

39 నగరాలకు ప్రాణవాయువు అందజేత ఇప్పటి వరకు దేశంలోని 15 రాష్ట్రాల్లోని 39 నగరాలు / పట్టణాలకు ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు ప్రాణవాయువు అందించాయి. ఉత్తరప్రదేశ్‌లో లక్నో, వారణాసి, కాన్పూర్, బరేలీ, గోరఖ్‌పూర్, ఆగ్రా నగరాలకు, మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని సాగర్, జబల్పూర్, కట్ని, భోపాల్, మహా రాష్ట్రంలోని నాగ్‌పూర్, నాసిక్, పుణె, ముంబయి, సోలాపూర్ నగరాలకు, తెలంగాణలోని హైదరాబాద్ నగరాలకు, హర్యానాలోని గురుగ్రామ్, ఫరీదాబాద్, ఢిల్లీలోని ఢిల్లీ కంటోన్మెంట్, ఓఖ్లా, తుగ్లకాబాద్, రాజస్థాన్‌లోని కోట, కంకపరా పట్టణాలకు, కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు, ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, గుంటూరు, తాడిపత్రి, విశాఖపట్టణం నగరాలకు కేరళ రాష్ట్రంలోని ఎర్నాకుళం, తిరువల్లూరు, చెన్నై, టుటికోరిన్, కోయంబత్తూరు, తమిళనాడులోని మదురై, పంజాబ్‌లోని భటిండా ఉ ఫిలౌర్, అస్సాంలోని కమ్రూప్ మరియు జార్ఖండ్‌లోని రాంచీ నగరాలకు ప్రాణ వాయువును ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందించాయి. భారతీయ రైల్వేలు ఆక్సిజన్ సరఫరా స్థానాలతో వేర్వేరు మార్గాలను మ్యాప్ చేశాయి. రాష్ట్రాల యొక్క ఏవైనా అభివృద్ధి అవసరాలకు సిద్ధంగా ఉన్నాయి. ఎల్ఎంఓను తీసుకురావడానికి రాష్ట్రాలు భారత రైల్వేకు ట్యాంకర్లను అందిస్తాయి. భారత రైల్వే పశ్చిమంలోని హపా, బరోడా, ముంద్రా, తూర్పున రూర్కెలా, దుర్గాపూర్, టాటానగర్, అంగుల్ వంటి ప్రదేశాల నుండి ఆక్సిజన్ తీసుకొని దానిని ఉత్తరాఖండ్, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, హర్యానా, తెలంగాణ, పంజాబ్, కేరళ, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ ఉ అస్సాం రాష్ట్రాలకు సంక్లిష్ట కార్యాచరణ మార్గ ప్రణాళిక దృశ్యాల మధ్య ఆక్సిజన్‌ను రవాణా చేస్తున్నాయి. రాష్ట్రాలకు ప్రాణ వాయువు ఉపశమనం సాధ్యమైనంత వేగంగా చేరుకునేలా చూడటానికి, రైల్వే ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ ఫ్రైట్ రైళ్లను నడపడంలో కొత్త ప్రమాణాలను, అపూర్వమైన సరికిత్త బెంచ్‌మార్క్‌లను సృష్టిస్తోంది. ఈ క్లిష్టమైన సరుకు రవాణా రైళ్ల సగటు వేగం చాలా సందర్భాలలో 55 కన్నా ఎక్కువగా ఉంది. అధిక ప్రాధాన్యత కలిగిన గ్రీన్ కారిడార్‌లో, అత్యవసర భావనతో, వివిధ మండలాల కార్యాచరణ బృందాలు చాలా సవాలు పరిస్థితులలో నిరంతరాయంగా పనిచేస్తున్నాయి. ఆక్సిజన్ వేగంగా సాధ్యమవ్వాలి వ్యవధిలో చేరుకునే నిర్ధారించుకోవడానికి చర్యలు చేపడుతోంది.

వివిధ విభాగాలపై సిబ్బంది మార్పుల కోసం సాంకేతిక నిలుపుదలను ఒక నిమిషానికి తగ్గించారు. ట్రాక్‌లు తెరిచి ఉంచి అప్రమత్తతను నిర్వహిస్తున్నారు.

ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ జిప్ చేయకుండా ఉండేందుకు గాను అధిక అప్రమత్తతను నిర్వహిస్తుంది. ఇతర సరుకుల రవాణా వేగం తగ్గని రీతిలో ప్రాణ వాయువు రవాణా జరుగుతోంది. కొత్త ఆక్సిజన్ వాయువు రవాణా అమలు చేయడం చాలా క్లిష్టమైన వ్యాయామం, గణాంకాలూ ఎప్పటికప్పుడుగా నవీకరించబడుతున్నాయి.

మరిన్ని లోడ్ చేయబడిన ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు రాత్రి తరువాత తమతమ గమ్య స్థానాలకు ప్రయాణాలను ప్రారంభిస్తాయి.

వరంగల్ రూరల్ జిల్లా పేరు మార్పు!

వరంగల్ రూరల్ జూన్ 19వరంగల్ రూరల్ జిల్లా పేరు మార్పుపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వరంగల్ రూరల్ జిల్లా పేరును హన్మకొండగా మార్చే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. వరంగల్, అర్బన్ రూరల్ జిల్లాలను వరంగల్, హన్మకొండ చారిత్రక నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అదే పేర్లతో కొనసాగించాలని సీఎం కేసీఆర్ ను కోరతామని తెలిపారు. ఈనెల 21న సీఎం కేసీఆర్ వరంగల్ పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు.

తెలంగాణలో జిల్లాల విభజనలో భాగంగా ఉమ్మడి వరంగల్‌ను వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామగా జిల్లాలు ఏర్పాటు చేశారు. అయితే, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ పేర్లను మార్చాలని విజ్ఞప్తులు వచ్చాయి. అయితే, ప్రభుత్వం మాత్రం పేర్లను మార్చలేదు. తాజగా సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది.

ఈ వినూత్న చొరవకింద 2-3 నెలల్లో లక్షమంది యువతకు శిక్షణ: ప్రధాని

న్యూఢిల్లీ, జూన్ 19:దేశవ్యాప్తంగాగల కోవిడ్-19 ముందువరుస సిబ్బంది కోసం 'ప్రత్యేక సత్వర శిక్షణ కార్యక్రమాని'కి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా 26 రాష్ట్రాల్లోని 111 కేంద్రాల్లో వారికి శిక్షణ ఇస్తారు. ఈ వినూత్న కార్యక్రమం కింద 2-3 నెలల వ్యవధిలోనే సుమారు లక్షమంది సిబ్బంది శిక్షణ పొందుతారు. దృశ్య-శ్రవణ మాధ్యమంద్వారా నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి-వ్యవస్థాపన శాఖ మంత్రి డాక్టర్ మహేంద్రనాథ్ పాండే, పలువురు ఇతర శాఖల మంత్రులు, రాష్ట్రాల మంత్రులు, నిపుణులు, ఇతర భాగస్వాములు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రధానమంత్రి ప్రసంగిస్తూ-కరోనాపై పోరాటంలో ఇదొక ముఖ్యమైన ముందడుగని చెప్పారు. దేశంలో వైరస్ ఉనికితోపాటు అది జన్యుపరంగా పరివర్తన చెందే అవకాశాలు అధికంగా ఉన్నాయని, ఇందుకు మనం సదా సర్వ సన్నద్ధులమై ఉండాలని ప్రధాని స్పష్టం చేశారు. ఈ వైరస్ మనకు ఎంతటి ప్రమాదకర సవాళ్లను విసరగలదో మహమ్మారి రెండోదశ స్పష్టం చూపిందని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఏ సవాలునైనా ఎదుర్కొనేలా సదా సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు లక్ష మందికిపైగా ముందువరుస యోధులకు శిక్షణ మరొక ముందడుగని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

ప్రపంచంలోని ప్రతి దేశానికి, వ్యవస్థకు, సమాజానికి, కుటుంబానికి, వ్యక్తికి ఈ మహమ్మారి కఠిన పరీక్ష పెట్టిందని ప్రధాని గుర్తుచేశారు. అదే సమయంలో శాస్త్రవిజ్ఞానం, ప్రభుత్వం, సమాజం, వ్యవస్థలు, వ్యక్తులు సర్వం తమతమ సామర్థ్యాలను విస్తరించుకోవాల్సిన అవశ్యకతపై అప్రమత్తం చేసిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం ఈ సవాలును సమర్థంగా ఎదుర్కొన్నదని- ప్రస్తుతం కోవిడ్ పీడితుల సంరక్షణ, చికిత్సకు సంబంధించి దేశంలో పీపీఈ కిట్లు, రోగనిర్ధారణ పరీక్ష-ఇతర మౌలిక వైద్య సదుపాయాలు వంటివి ఈ కృషికి నిదర్శనాలని తెలిపారు. దేశవ్యాప్తంగా సుదూర ప్రాంతాల్లోని ఆస్పత్రులకూ వెంటిలేటర్లు, ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ల వంటి అత్యవసర పరికరాలను అందేశామని శ్రీ మోదీ గుర్తుచేశారు. అంతేకాకుండా 1500 ఆక్సిజన్ ప్లాంట్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇన్నివిధాలుగా మనం కృషిచేస్తున్నా నిపుణ మానవశక్తి అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. అందుకే- ప్రస్తుత కరోనా యోధుల బలగానికి మద్దతునివ్వడం కోసం లక్షమంది యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ మేరకు మరో రెండుమూడు నెలల్లోనే వీరికి శిక్షణ పూర్తికాగలదని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

దేశంలోని అగ్రశ్రేణి నిపుణులు ఈ క్షణ కార్యక్రమం కోసం 6 కోర్సులకు రూపకల్పన చేశారని ప్రధానమంత్రి వెల్లడించారు. ఆయా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల అవసరాలకు తగినట్లుగా ఈ కోర్సులను ఇవాళ ప్రారంభించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా "గృహ సంరక్షణ మద్దతు, ప్రాథమిక సంరక్షణ మద్దతు, ఆధునిక సంరక్షణ మద్దతు, అత్యవసర సంరక్షణ మద్దతు, నమూనాల సేకరణ మద్దతు, వైద్య పరికరాల నిర్వహణ మద్దతు" కోర్సులలో శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన వివరించారు. ఈ కోర్సులద్వారా తాజా నైపుణ్య కల్పనసహా ఇప్పటికే వీటిలో కొంత శిక్షణ పొందినవారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్య రంగంలోని ముందువరుస సిబ్బందికి తాజా శక్తిసామర్థ్యాలు సమకూరడమేగాక యువతరానికి కొత్త ఉద్యోగ అవకాశాలు అందివస్తాయన్నారు.

నైపుణ్యం, నైపుణ్యానికి మెరుగు, నైపుణ్యాభివృద్ధి అనే త్రిగుణ మంత్రానికి ఎంతటి ప్రాధాన్యం ఉన్నదో కరోనా కాలం రుజువు చేసిందని ప్రధానమంత్రి అన్నారు. కాగా, దేశంలో తొలిసారిగా నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వశాఖ ఏర్పాటుసహా 'నైపుణ్య భారతం కార్యక్రమం' ప్రత్యేకంగా ప్రారంభించబడిందని ప్రధాని గుర్తుచేశారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా "ప్రధానమంత్రి నైపుణ్య కేంద్రాలు" ఏర్పాటయ్యాయని పేర్కొన్నారు. నేటి పరిస్థితులు, అవసరాలకు తగినట్లు ఏటా లక్షలాది యువతకు శిక్షణ ఇవ్వడంలో 'నైపుణ్య భారతం కార్యక్రమం' ఎంతగానో దోహదం చేస్తున్నదని చెప్పారు. తదనుగుణంగా గత సంవత్సరం మహమ్మారి పరిస్థితుల్లోనూ దేశవ్యాప్తంగా లక్షలాది ఆరోగ్య కార్యకర్తలకు నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వశాఖ ద్వారా శిక్షణ లభించిందని పేర్కొన్నారు.మన దేశ జనాభా విస్తృతికి తగినట్లు ఆరోగ్య రంగంలో వైద్యులు, నర్సులు, వైద్యసహాయ (పారామెడికల్) సిబ్బంది సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని ప్రధాని చెప్పారు. ఆ మేరకు గత ఏడేళ్లుగా తదేక దృష్టితో కొత్త 'ఎయిమ్స్ (ఎఎఐఓ), వైద్య/నర్సింగ్ కళాశాలల వంటివి ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని తెలిపారు. అదేవిధంగా వైద్యవిద్య, సంబంధిత వ్యవస్థలలో అనేక సంస్కరణలను ప్రోత్సహించినట్లు పేర్కొన్నారు. ఆరోగ్య రంగం కోసం వృత్తి నిపుణులను సంసిద్ధం చేయడంలో శ్రద్ధ, కృషి అత్యంత వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

దేశవ్యాప్తంగా వివిధ గ్రామాల్లోని వైద్య కేంద్రాల పరిధిలో సేవలందించే ఆశా, ఏఎన్ఎం, అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు మన ఆరోగ్య రంగానికి బలమైన మూలస్తంభాలని ప్రధానమంత్రి అన్నారు. అయితే, ఆరోగ్య రంగంపై చర్చల సందర్భంగా వారి ప్రస్తావన అంతగా వినిపించదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాధి వ్యాప్తి నిరోధం కోసం దేశంలో నేడు కొనసాగుతున్న ప్రపంచంలోనే అత్యంత భారీ టీకాల కార్యక్రమంలో వారు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఎన్నో ప్రతికూలతల నడుమ దేశంలోని ప్రతి ఒక్కరి భద్రత కోసం ఆరోగ్య కార్యకర్తలు నిర్విరామ సేవలందిస్తున్నారని ప్రధానమంత్రి కొనియాడారు. దేశంలోని గ్రామీణ, పర్వత, గిరిజ, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధి వ్యాప్తి నిరోధం దిశగా వారెంతో విశిష్ట పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో జూన్ 21 నుంచి ప్రారంభం కానున్న టీకాల కార్యక్రమానికి సంబంధించి అనేక మార్గదర్శకాలు జారీచేసినట్లు ప్రధానమంత్రి చెప్పారు. ఆ మేరకు టీకాలు వేయడంలో ప్రస్తుతం 45 ఏళ్లు పైబడినవారికి ప్రాధాన్యం ఇస్తున్న రీతిలోనే 45 ఏళ్ల లోపువారికీ సమాన ప్రాధాన్యం ఉంటుందని ఆయన వివరించారు. తదనుగుణంగా కరోనా విధివిధానాలను పాటిస్తూ దేశంలోని ప్రతి పౌరునికీ ఉచితంగా టీకా వేయడంపై కేంద్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ప్రకటించారు. కొత్త కోర్సులలో శిక్షణ పొందబోయే అందరికీ ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలుపుతూ, వారి కొత్త నైపుణ్యాలు దేశ పౌరులందరి ప్రాణరక్షణకు ఉపయోగపడగలవని ఆకాంక్షించారు.

పర్యావరణ రంగంలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్న - భారత్, భూటాన్ దేశాలు

న్యూఢిల్లీ, జూన్ 19:భారత్, భూటాన్ దేశాలు పర్యావరణ రంగంలో రెండు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి ఒక అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. భారతదేశం తరఫున, కేంద్ర అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్; భూటాన్ తరఫున విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి మరియు జాతీయ పర్యావరణ కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ తాండి దోర్జీ, ఈ అవగాహన ఒప్పందంపై - దృశ్య మాధ్యమం ద్వారా సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా శ్రీ జవదేకర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పు, వ్యర్థ పదార్థాల నిర్వహణ వంటి అంశాలకు సంబంధించి, ద్వైపాక్షిక సహకారంలో కొత్త మార్గాలకు, ఈ అవగాహన ఒప్పందం, అవకాశం కల్పించనుందని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాన్ని ఒక ప్రతీకగా ఆయన అభివర్ణిస్తూ, వాతావరణ మార్పులతో సహా పర్యావరణ సంబంధిత సమస్యలపై భూటాన్‌తో చర్చలు జరపాలని భారత్ కోరుకుంటోందని, తెలియజేశారు.

భారత్, భూటాన్ దేశాల మధ్య భాగస్వామ్యం మరియు మద్దతును మరింత పెంచడానికి, వాయు కాలుష్యం నివారణ, వ్యర్థ పదార్థాల నిర్వహణ, రసాయన నిర్వహణ, వాతావరణ మార్పు మొదలైన రంగాలలో ఉత్తమ పద్ధతులను ఇచ్చి పుచ్చుకోడానికీ ఈ అవగాహన ఒప్పందం ఒక వేదికగా నిలుస్తుంది. పరస్పర ఆసక్తి ఉన్న రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టులను ప్రారంభించే అవకాశాలను కూడా ఈ ఒప్పందం కల్పిస్తుంది. శాస్త్ర, సాంకేతిక, నిర్వహణ సామర్థ్యాలను ఈ అవగాహన ఒప్పందం బలోపేతం చేయడంతో పాటు, ఇరు దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి వీలుగా పర్యావరణ రంగంలో సహకారాన్ని కూడా ఈ ఒప్పందం విస్తరించనుంది.

జమ్మూ-కశ్మీర్ ప్రజల సర్వతోముఖాభివృద్ధి, సంక్షేమమే, మోదీ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశం : అమిత్ షా

న్యూఢిల్లీ, జూన్ 19:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రతిపాదించిన "పారదర్శకతతో అభివృద్ధి" అనే లక్ష్య సాధన దిశగా, జమ్మూ-కశ్మీర్ లో చేపట్టిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టు ల పురోగతిని, కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా, ఈ రోజు, న్యూ ఢిల్లీ లో సమీక్షించారు. జమ్మూ-కశ్మీర్ ప్రజల సర్వతోముఖాభివృద్ధి, సంక్షేమం మోదీ ప్రభుత్వానికి అత్యంత ప్రధానం అని శ్రీ షా పేర్కొన్నారు. జమ్మూ-కశ్మీర్ లో కేంద్ర ప్రభుత్వ పథకాలు 90 శాతం మంది ప్రజలకు చేరుకోవడాన్ని కేంద్ర హోంమంత్రి ప్రశంసించారు. కోవిడ్-19 టీకాలు వేసే కార్యక్రమం జమ్మూ-కశ్మీర్ లో 76 శాతం, నాలుగు జిల్లాల్లో 100 శాతం చొప్పున అమలు చేసినందుకు లెఫ్టినెంట్ గవర్నర్ మరియు అతని బృందాన్ని శ్రీ అమిత్ షా ఈ సందర్భంగా అభినందించారు.

ప్రధానమంత్రి అభివృద్ధి ప్యాకేజీ, ఫ్లాగ్-షిప్, ఐకానిక్, పారిశ్రామిక అభివృద్ధి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసినందుకు హోంమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. పశ్చిమ పాకిస్తాన్, పి.ఓ.జె.కే, నుండి వచ్చిన శరణార్థులతో పాటు, కశ్మీర్ నుండి జమ్మూకు వచ్చే వలసదారులు అందరికీ, శరణార్థుల ప్యాకేజీ కింద ప్రయోజనాలను త్వరగా అందించాలని కేంద్ర హోంమంత్రి ఆదేశించారు.

ప్రధానమంత్రి అభివృద్ధి ప్యాకేజీ, పారిశ్రామిక అభివృద్ధి ప్రాజెక్టులతో సహా అనేక ఇతర అభివృద్ధి పథకాలను వేగంగా పూర్తి చేయాలని శ్రీ అమిత్ షా కోరారు. 3,000 మెగావాట్ల పాకల్ దుల్ మరియు కిరు హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టులతో పాటు, 3,300 మెగావాట్ల ఇతర ప్రాజెక్టులను కూడా వేగంగా ప్రారంభించాలని ఆయన ఆదేశించారు.

పంచాయతీరాజ్ సంస్థలు, పట్టణ స్థానిక సంస్థల బలోపేతం కోసం, సభ్యులకు వెంటనే శిక్షణ ఇవ్వాలని, శ్రీ అమిత్ షా అధికారులను ఆదేశించారు. వారు కూర్చోడానికి సరైన ఏర్పాట్లు చేయాలనీ, ఈ సంస్థలు సజావుగా పని చేయడానికి వీలుగా సిబ్బందికి పరికరాలు, ఇతర వనరులను అందించాలనీ, ఆయన ఆదేశించారు. దీనితో పాటు, దేశంలోని వివిధ ప్రాంతాలను సందర్శించాలని, పంచాయతీ సభ్యులను, ఆయన ఆదేశించారు. తద్వారా, దేశంలోని అభివృద్ధి చెందిన వివిధ పంచాయతీలు ఎలా పనిచేస్తున్నాయో, సమాచారం తెలుసుకునే అవకాశం, వారికి, కలుగుతుందని, ఆయన తెలియజేశారు.

ఎక్కువ మందికి ఉపాధి కల్పించడానికి వీలుగా, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎ. పరిధిని పెంచవలసిన ఆవశ్యకతను, కేంద్ర హోం మంత్రి నొక్కి చెప్పారు. అదే సమయంలో, రైతుల ఆదాయాన్ని పెంచడానికి వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను ఉపయోగించ వలసిన అవసరం గురించి, ప్రతి జిల్లాలో కనీసం ఒక వ్యవసాయ ఆధారిత పరిశ్రమను ఏర్పాటు చేయడం గురించి, కూడా ఆయన మాట్లాడారు. జమ్మూ-కశ్మీర్‌లో ఆపిల్ ఉత్పత్తిలో నాణ్యత మరియు సాంద్రతలను పెంచేందుకు కృషి చేయాలని కూడా, ఆయన సూచించారు. తద్వారా, ఆపిల్ పండించే రైతులు, తమ పంటకు గరిష్ట ధరను అందుకుంటారు.

ఏటా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి 6,000 రూపాయలు జమ చేసే ప్రధాన్ మంత్రి కిసాన్ యోజన మరియు కిసాన్ క్రెడిట్ కార్డ్ యోజన వంటి, రైతులకోసం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు, రైతులందరికీ అందేలా చూడాలని, జమ్మూ-కశ్మీర్ కు చెందిన పాలనా యంత్రాంగాన్ని, కేంద్ర హోంమంత్రి, ఆదేశించారు.

పారిశ్రామిక విధానం యొక్క ప్రయోజనాలు చిన్న తరహా పరిశ్రమలకు చేరేలా చూడాలని కూడా కేంద్ర హోంమంత్రి కోరారు. యువతకు ఉపాధి కల్పించడానికి చేస్తున్న ప్రయత్నాలను; పబ్లిక్-డొమైన్ లో ఉంచిన అన్ని అభివృద్ధి పనుల జియో-ట్యాగింగ్ చేయడం, ప్రభుత్వ ఈ-మార్కెట్ ప్లేస్ (జి.ఈ.ఎమ్) ద్వారా కొనుగోలు చేయడం; గ్రామ స్వరాజ్, సామాజిక భద్రత తో పాటు, ఇతర వ్యక్తిగత లబ్ధిదారుల పథకాలకు చెందిన దాదాపు పంద శాతం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా డబ్బు జమ చేయడం; వంటి సంస్థాగత సంస్కరణలను, కేంద్ర హోంమంత్రి ప్రశంసించారు.

ఈ సమావేశంలో - జమ్మూ-కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్, శ్రీ మనోజ్ సిన్హా తో పాటు, కేంద్ర ప్రభుత్వం మరియు జమ్మూ-కశ్మీర్ ప్రభుత్వాలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

కాశ్మీర్ టు కన్యాకుమారి.. రాహుల్ గాంధీ పాదయాత్ర

హైదరాబాద్ , జూన్ 19:ఏఐసీసీ అధ్యక్షుడిగా రాహుల్ గాంధీ మళ్లీ పగ్గాలు చేపట్టాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి రాహుల్ గాంధీ పాదయాత్ర ప్రజలకు ఒక ధైర్యాన్ని ఇస్తుందని అన్నారు. దేశ నిర్మాణానికి సంబంధించి నేర్పు, విజన్ ఉన్న నాయకుడు రాహుల్ గాంధీ అని చెప్పారు. ఏఐసీసీ అధ్యక్షపదవి స్వీకరించాలని కోరుతూ సీఎల్పీ పక్షాన లేఖ రాస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భగా రాష్ట్రవ్యాప్తంగా పేదలకు, కరోనా బాధితులకు పెద్ద ఎత్తున ఆహార పదార్థాలను కాంగ్రెస్ పార్టీ పంపిణీ చేసిందని చెప్పారు. అదే విధంగా ఎన్.ఎస్.యూ.ఐ, యూత్ కాంగ్రెస్, ఇతర అనుబంధ సంఘాలు ఉచిత వ్యాక్సినేషన్ డ్రై

క్రీడా పురస్కారాలు-2021 కోసం దరఖాస్తు గడువు తేదీని పొడిగించిన కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జూన్ 19:2021 సంవత్సరానికిగాను; రాజీవ్‌గాంధీ ఖేల్ రత్న పురస్కారాలు, అర్జున పురస్కారం, ద్రోణాచార్య పురస్కారం, ధ్యాన్‌చంద్ పురస్కారం, రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కార్, మౌలానా అబుల్ కలాం అజాద్ ట్రోఫీ కోసం నామినేషన్లు, దరఖాస్తులు ఆహ్వానిస్తూ గత నెల 20న కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ప్రకటనలు ఇచ్చింది. ఈ ప్రకటనలను మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ లిలిలి.ఎజీబ.నితిఇ.తిని లో ఉంచింది.

ఈ నెల 21గా ఉన్న దరఖాస్తుల గడువు తేదీని ఈ నెల 28వ తేదీ వరకు మంత్రిత్వ శాఖ పొడిగించింది. అర్హత గల క్రీడాకారులు, శిక్షకులు, సంస్థలు, విశ్వవిద్యాలయాలు తమ దరఖాస్తులు లేదా నామినేషన్లను బబీతీవనిటతీజీ.ఎజీటజీలఏనితిఇ.తిని లేదా ణతితీనితిబష్ట.ఎబీఎజీతీఏనితిఇ.తిని కు ఈమెయిల్ చేయాలని మంత్రిత్వ శాఖ సూచించింది. భారత ఒలింపిక్ సంఘాలు, భారత క్రీడాప్రాధికార సంస్థ, గుర్తింపు పొందిన జాతీయ క్రీడా సంస్థలు, క్రీడా ప్రోత్సాహక బోర్డులు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడా ఈ సమాచారాన్ని మంత్రిత్వ శాఖ పంపింది. ఈ నెల 28 తర్వాత వచ్చే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోరు.

కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కలిసికట్టుగా పోరాడతాం : డీకే శివకుమార్

బెంగళూర్, జూన్ 19:: కర్నాటకలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సమిష్టి నాయకత్వంలో పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర శాఖ చీఫ్ డీకే శివకుమార్ వెల్లడించారు. బీజేపీలో నాయకత్వ మార్పు అంశం, అంతర్గత విభేదాల నేపథ్యంలో డీకే ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై ఎలాంటి వ్యాఖ్యలూ చేయరాదని పార్టీ నేతలను ఆయన హెచ్చరించారు. సీఎం పదవి గురించి మాట్లాడవద్దని తాము ఎమ్మెల్యే జమీర్ అహ్మద్ ఇతర నేతలను వారించామని డీకే పేర్కొన్నారు.

పార్టీకి హాని చేసే వ్యాఖ్యలు చేయవద్దని కాంగ్రెస్ హైకమాండ్ కూడా జమీర్‌కు స్పష్టం చేసిందని చెప్పారు. ఎమ్మెల్యే జమీర్ అహ్మద్ మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామితో పాటు ఆయన వర్గంపై అమర్యాదకర వ్యాఖ్యలు చేయడం పార్టీలో కలకలం రేపింది. కుమారస్వామికి వ్యతిరేకంగా జమీర్ చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమైనవని, పార్టీకి ఎలాంటి సంబంధం లేదని డీకే వివరణ ఇవ్వాల్సి వచ్చింది. ఎవరిని ఉద్దేశించి కించపరిచే వ్యాఖ్యలు చేయడానికి పార్టీ నేతలు, కార్యకర్తలు దూరంగ ఉండాలని ఆయన కోరారు.

విప్రో ఉద్యోగులకు డబుల్ ధమాకా..!

న్యూఢిల్లీ, జూన్ 19: కరోనా వైరస్ కాలంలో తమ ఉద్యోగులకు మరోసారి శుభవార్త చెప్పింది ప్రముఖ ఐటీ సంస్థ విప్రో సంస్థ. రెండోసారి జీతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు విప్రో యాజమాన్యం శనివారం ప్రకటించింది. ఉద్యోగుల జీతాలు పెరగడం ఈ ఏడాదిలో ఇది రెండోసారి. జనవరి నెలలోనే జీతాలు పెంచారు. సంస్థలోని 80 శాతం ఉద్యోగులు ఈ జీతాల పెంపు లబ్ది పొందనున్నారు. ఈ పెంపుదల 2021 సెప్టెంబర్ 1 నుంచి వర్తించనున్నదని విప్రో సంస్థ పేర్కొన్నది. ఇప్పటికే రెండు సార్లు జీతాల పెంపుదల నిర్ణయం తీసుకుని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ముందు వరుసలో ఉన్నది.

సంస్థ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఈ జీతం పెంపుదల బ్యాండ్ 3 వరకు ఉన్న ఉద్యోగులకు వర్తించనున్నది. వీరిలో అసిస్టెంట్ మేనేజర్లు, వారి క్రింద ఉద్యోగులు ఉంటారు. జనవరి నెలలో కూడా 80 శాతం ఉద్యోగుల జీతం బ్యాండ్ 3 వరకు పెంచినట్లు కంపెనీ ప్రకటించింది. అయితే, సీ 1 బ్యాండ్‌లోని అర్హతగల ఉద్యోగులు జూన్ నుంచి మెరుగైన జీతం పొందడం ప్రారంభిస్తారని విప్రో తెలిపింది. ఈ బృందంలో మేనేజర్స్, అంతకంటే ఎక్కువ స్థాయి ఉద్యోగులు ఉన్నారు. అత్యుత్తమ పనితీరు కనబరిచే ఉద్యోగులకు అధిక వేతనాల పెంపుతో పాటు రివార్డ్ ఇవ్వనున్నట్లు కంపెనీ పేర్కొన్నది.

2021 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఆర్థిక ఫలితాలను విడుదల చేసిన విప్రో.. ఉద్యోగులను నిలబెట్టుకోవడానికి కంపెనీ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపింది. నాలుగో త్రైమాసికంలో విప్రో అట్రిషన్ రేటు (డ్రాపౌట్ రేటు) 12.1 శాతం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంస్థ క్యాంపస్ ద్వారా 10,000 మంది ఫ్రెషర్లను నియమించింది.

డెల్టా వేరియంట్ పట్ల అప్రమత్తత అవసరం : కేరళ సీఎం

తిరువనంతపురం, జూన్ 19: : కరోనా వైరస్ కేసులు తగ్గుముఖం పడుతున్నా రాష్ట్రంలో అత్యంత వేగంగా విస్తరించే డెల్టా వేరియంట్ ముప్పు ఉన్నందున ప్రజలు కొవిడ్-19 నిబంధనలను పాటించాలని కేరళ సీఎం పినరయి విజయన్ అన్నారు. కేరళలో కరోనా కేసులు 42 శాతం తగ్గాయని, అయితే వైరస్ డెల్టా వేరియంట్ ముప్పును ఎదుర్కొంటున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

ఇక కేరళలో తాజాగా 11,361 పాజిటివ్ కేసులు వెలుగుచూడగా మహమ్మారి బారినపడి 90 మంది మరణించారు. కరోనా కేసులు తగ్గుముఖం పట్టడంతో కేరళలో శనివారం నుంచి దశలవారీగా అన్ లాక్ ప్రక్రియ మొదలైంది. 8 శాతం కన్నా తక్కువ పాజిటివిటీ రేటు ఉన్న జిల్లాల్లో ప్రవేశించేందుకు ఎలాంటి పాస్ అవసరం లేదని అధికారులు పేర్కొన్నారు.

దేశంలో విరుచుకుపడనున్న థర్డ్‌వేవ్: ఎయిమ్స్ చీఫ్

న్యూఢిల్లీ: దేశంలో కరోనా సెకండ్ వేవ్ ఇప్పుడిప్పుడే తగ్గుముఖం పడుతున్నది. మొదటి వేవ్‌తో పోల్చితే రెండో వేవ్ తీవ్ర ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో భారత్‌లో థర్డ్‌వేవ్ వ్యాపించడం అనివార్యమని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రణ్‌దీప్ గులేరియా అభిప్రాయపడ్డారు.

ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 6 నుంచి 8 వారాల్లో కొవిడ్ మూడో వేవ్ విరుచుకుపడే అవకాశం ఉందని చెప్పారు. అన్‌లాక్ కారణంగా ప్రజలు కొవిడ్ నిబంధనలు పాటించడం లేదని, దాంతో వైరస్ రూపాంతరం చెందుతూ ఉంటుందని ఆయన తెలిపారు.

కొవిడ్ హాట్‌స్పాట్లలో తగిన నిఘా ఉంచడం అవసరమని చెప్పారు. దేశంలో ఉన్న జనాభాకు టీకాలు అందించడం, కొవిషీల్డ్ వ్యాక్సిన్ డోస్‌కు, డోస్‌కు మధ్య అంతరం తగ్గించడం సవాల్‌గా మారిందని ఆయన పేర్కొన్నారు. కరోనా మొదటి, రెండో వేవ్‌ల నుంచి ఏం నేర్చుకున్నామో గుర్తు చేసుకోవాలన్నారు. కానీ, పలు రాష్ట్రాలు అన్‌లాక్ చేయడంతో జనం కనీస కొవిడ్ నిబంధనలు కూడా పాటించడం లేదని వాపోయారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మళ్లీ పాజిటివ్ కేసులు పెరుగడం ఖాయమని డాక్టర్ రణ్‌దీప్ గులేరియా హెచ్చరించారు.

ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

వరంగల్ రూరల్,జూన్ 19:: జిల్లాలోని శాయంపేట మండలం, మందారిపేట శివారులో హన్మకొండ నుంచి జయశంకర్ భూపాలపల్లి కి వెళుతుండగా లారీ ? ఆర్టీసి బస్సు ఢీ కొన్న ప్రమాదంలో 20 మంది ప్రయాణికులు గాయపడటం పట్ల మంత్రి సత్యవతి రాథోడ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వెంటనే ఎంజీఎం వైద్య అధికారులతో మాట్లాడారు.

క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయాలపాలైన వారికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ ప్రమాదానికి కారణాన్ని తెలుసుకుని కారకులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఆరోగ్య, భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : సంతోష్ గంగ్వార్

న్యూఢిల్లీ, జూన్ 19:కార్మికుల ఆరోగ్యం, భద్రత మరియు సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్మిక, ఉపాధి శాఖ మంత్రి శ్రీ సంతోష్ గంగ్వార్ అన్నారు. కోవిడ్ మహమ్మారిని దృష్టిలో ఉంచుకుని కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల వివరాలను తెలియచేస్తూ రూపొందించిన కరపత్రాలను మంత్రి ఈ రోజు విడుదల చేశారు. అర్హులైన వారందరికి సంక్షేమ పథకాల ఫలితాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని మంత్రి తెలిపారు. కోవిడ్ వల్ల పరిస్థితుల్లో వస్తున్న మార్పులను గుర్తిస్తున్న ప్రభుత్వం వీటికి అనుగుణంగా తగిన చర్యలను అమలు చేస్తున్నదని అన్నారు. కార్మికుల ఆరోగ్య సంరక్షణ, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకుంటుందని మంత్రి తెలిపారు.

కార్మికులకు కల్పిస్తున్న సామాజిక భద్రతా ప్రయోజనాలను మెరుగు పరచి విస్తృతం చేసి అమలు చేస్తున్నామని శ్రీ గంగ్వార్ వివరించారు. అయితే, దీనివల్ల యాజమాన్యాలపై ఎటువంటి అదనపు భారం ఉండదని అన్నారు. కోవిడ్ మహమ్మారి విస్తరిస్తున్న సమయంలో కార్మికులు తమ ఆరోగ్యం, తమ కుటుంబ సభ్యుల ఆరోగ్య అంశాలతో వున్నారని మంత్రి అన్నారు. కార్మికులలో నెలకొన్న ఆందోళనను గుర్తించిన ప్రభుత్వం సామాజిక భద్రత అందించడానికి అమలు చేస్తున్న ఈఎస్ఐఐ, ఈపీఎఫ్ఓ నిబంధనలను సులభతరం చేసిందని అన్నారు.

ఉద్యోగుల డిపాజిట్ తో ముడిపడివున్న భీమా పథకంలో సభ్యునిగా ఉన్న వ్యక్తి దురదృష్టవశాత్తు మరణించినప్పుడు లేదా అనారోగ్యానికి గురైనప్పుడు అతని కుటుంబ సభ్యులు పథకం ప్రయోజనాలు పొందేవిధంగా మార్పులు చేశామని మంత్రి వివరించారు. ప్రస్తుతం ఈ పథకం కింద గ్రాట్యుటీ చెల్లింపు కోసం కనీస సర్వీస్ అవసరంఉండదు. కార్మికుడు అనారోగ్యంతో విధులకు హాజరు కాలేని స్థితిలో వున్నప్పుడు ఈపీఎఫ్, ఎంపీ చట్టం ప్రకారం ఏడాదిలో 91 రోజులపాటు వేతనంలో 70%ని చెల్లించడం జరుగుతోంది.

ఇటీవల మంత్రిత్వశాఖ ఈ కింది సవరణలను అమలులోకి తీసుకుని వచ్చింది.

ఎ . మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు అందించే గరిష్ట ప్రయోజనం మొత్తాన్ని 6 లక్షల రూపాయల నుంచి ఏడు లక్షల రూపాయలకు పెంచారు.

బి. మరణానికి ముందు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సంస్థలలో 12 నెలల నిరంతరాయంగా సభ్యుడిగా ఉన్న మరణించిన ఉద్యోగుల కుటుంబంలో అర్హతగల సభ్యులకు కనీసం 2.5 లక్షల హామీ ప్రయోజనం అందిస్తారు. ఒకే సంస్థలో 12 నెలలు పని చేసి ఉండాలన్న నిబంధనను ఇది తొలగించింది. ఒక సంస్థలో కనీసం ఏడాది పాటు పనిచేయాలన్న నిబంధన వల్ల ప్రయోజనాలను కోల్పోతున్న కాంట్రాక్టు / సాధారణ కార్మికులకు ఈ సవరణ ఉపశమనం కలిగిస్తుంది.

సి. కనీస 2.5 లక్షల రూపాయల పరిహారాన్ని ఫిబ్రవరి 15, 2020 నుం చెల్లిస్తారు.

డి . రాబోయే 3 సంవత్సరాల్లో అర్హతగల కుటుంబ సభ్యులు 2021-22 నుంచి 2023-24 సంవత్సరాలలో ఈడీఎల్ఐ నుంచి అదనంగా 2185 కోట్ల రూపాయలను పొందుతారని అంచనా వేయడం జరిగింది.

ఇ. ఈ పథకం కింద మరణం కారణంగా క్లెయిమ్‌ల సంఖ్య సంవత్సరానికి 50,000 కుటుంబాలుగా అంచనా వేయబడింది. వీటిలో సుమారు 10,000 మంది కార్మికులు కోవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయి ఉంటారని అంచనా వేస్తున్నారు.పని చేస్తున్న ప్రాంతంలో తగిలిన గాయం కారణంగా బీమా చేసిన వ్యక్తి (ఐపి) మరణించినప్పుడు లేదా అంగవైకల్యానికి గురైనప్పుడు అతనికి చెల్లిస్తున్న సగటు రోజువారీ వేతనంలో 90% కు సమానమైన పెన్షన్ జీవిత భాగస్వామి మరియు వితంతువు తల్లికి జీవితకాలం మరియు పిల్లలకు లభిస్తుంది పిల్లలు 25 సంవత్సరాల వయస్సు వచ్చేంతవరకు ఈ ప్రయోజనాన్ని పొందుతారు. ఆడపిల్లకి ఆమె వివాహం వరకు ప్రయోజనం లభిస్తుంది.

ఈఎస్ఐఐ పథకం కింద బీమా చేసిన వ్యక్తుల కుటుంబాలను ఆదుకోవడానికి వారు ఆన్‌లైన్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించడం జరిగింది. బీమా చేసిన వ్యక్తికి కోవిడ్ వ్యాధి నిర్ధారణ అయిన తరువాత లేదా మరణించినప్పుడు పేర్లు నమోదు చేసుకున్నవారు అర్హత పరిస్థితులకు లోబడి ఉపాధి గాయం కారణంగా మరణించే బీమా వ్యక్తులపై ఆధారపడినవారు అందుకున్న అదే ప్రయోజనాలను మరియు అదే స్థాయిలో పొందటానికి అర్హులుగా వుంటారు. దీనికోసం ఈ కింది నిబంధనలు అమలవుతాయి.

జి. మరణానికి దారితీసే కోవిడ్ వ్యాధి నిర్ధారణకు కనీసం మూడు నెలల ముందు ఆ వ్యక్తి ఈఎస్ఐఐ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు అయి ఉండాలి.

బి. మరణానికి కారణమయ్యే కోవిడ్ -19 వ్యాధి నిర్ధారణకు ముందు ఒక సంవత్సరం పాటు సదరు కార్మికునికి కనీసం 78 రోజులు వేతనాలు చెల్లించి వండాలి లేదా వేతనం పొందడానికి అర్హత కలిగి ఉండాలి.

అర్హతలను కలిగి కోవిడ్ -19 వ్యాధి కారణంగా మరణించిన కార్మికులపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి నెలా బీమా చేసిన వ్యక్తి యొక్క సగటు రోజువారీ వేతనాలలో 90% వారి జీవితకాలంలో పొందడానికి అవకాశం ఉంటుంది.మరణించిన కార్మికుడి జీవిత భాగస్వామి సంవత్సరానికి 120 రూపాయల నామమాత్రపు చెల్లింపుతో వైద్య సంరక్షణకు అర్హత సాధిస్తారు.కోవిడ్ -19 నుంచి కోలుకున్న 30 రోజుల తరువాత సంభవించే కోవిడ్ -19 సంబంధిత మరణాలకు కూడా ఈ పథకం వర్తిస్తుంది.

ప్రస్తుత కోవిడ్ మహమ్మారిని దృష్టిలో ఉంచుకుని పింఛన్లు త్వరగా పంపిణీ చేయాలని బ్యాంకులను ఆదేశించిన - కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జూన్ 19:వయోవృద్ధులు "జీవన సౌలభ్యాన్ని" కలగజేయాలని కోరే లక్ష్యంతో చేపట్టిన ఒక పెద్ద సంస్కరణ లో భాగంగా, ప్రస్తుత కోవిడ్ మహమ్మారి ని దృష్టిలో ఉంచుకుని పింఛన్లు త్వరగా పంపిణీ చేయాలని బ్యాంకులను ఆదేశించడం జరిగింది. పింఛనుదారుడు మృతిచెందిన సందర్భంలో, మరణించిన పింఛనుదారుల జీవిత భాగస్వామి లేదా కుటుంబ సభ్యులను అనవసరమైన వివరాలు మరియు పత్రాలను కోరడం ద్వారా ఎటువంటి అసౌకర్యానికి గురి చేయకుండా, వారికి పింఛన్లు త్వరగా పంపిణీ చేయాలని కూడా, ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

కేంద్ర పింఛన్లు, పింఛనుదారుల సంక్షేమ శాఖ జారీ చేసిన ఆదేశాల గురించి, కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ (డి.ఓ.ఎన్.ఈ.ఆర్) సహాయ మంత్రి (ఇండిపెండెంట్ ఛార్జ్); ప్రధానమంత్రి కార్యాలయం; సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, విలేకరులకు వివరిస్తూ, పింఛనుదారుడు మృతి చెందిన సందర్భంలో, మరణించిన వారి కుటుంబ సభ్యులను అనవసరమైన వివరాలు మరియు పత్రాలు సమర్పించాలని, పింఛను పంపిణీ చేసే బ్యాంకులు కోరుతున్నట్లు, తమ శాఖ దృష్టికి వచ్చినట్లు, తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం, పింఛనుదారులతో సహా అందరికీ "జీవన సౌలభ్యం" కల్పించాలనే లక్ష్యానికి కట్టుబడి ఉందనీ, అందువల్ల, ముఖ్యంగా మహమ్మారి సమయంలో, వృద్ధ పౌరులకు ఇటువంటి అసౌకర్యాలను నివారించాలనీ, ఆయన పేర్కొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసే అన్ని బ్యాంకుల అధిపతులకు జారీ చేసిన ఒక ప్రకటనలో, మృతి చెందిన పింఛనుదారుని కుటుంబ సభ్యులను అనవసరంగా వేధించకుండా, మరణించిన పింఛనుదారుని మరణ ధృవీకరణ పత్రం ఆధారంగా, వారి కుటుంబ పింఛను ప్రారంభించాలని ఆదేశించడం జరిగింది. ఒకవేళ పింఛనుదారుడు తన జీవిత భాగస్వామితో ఉమ్మడి బ్యాంకు ఖాతా కలిగి ఉంటే, కుటుంబ పింఛను ప్రారంభానికి ఒక సాధారణ లేఖ లేదా దరఖాస్తు సమర్పిస్తే సరిపోతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మృతిచెందిన పింఛనుదారునితో, అతని జీవిత భాగస్వామికి ఉమ్మడి బ్యాంకు ఖాతా లేని పక్షంలో, కుటుంబ పింఛను ప్రారంభం కావడానికి, ఇద్దరు సాక్షుల సంతకాలతో, ఫారం-14 అనే ఒక సాధారణ దరఖాస్తు సమర్పిస్తే సరిపోతుంది.

తాజా సూచనల గురించి, సంబంధిత అధికారులకు తెలియజేయడంతో పాటు, కుటుంబ పింఛన్ల కేసులను సానుభూతితో, కారుణ్య భావంతో పరిష్కరించడానికి వీలుగా, వారికి, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కూడా, పింఛన్లు మరియు పింఛనుదారుల సంక్షేమ శాఖ (డి.ఓ.పి.పి.డబ్ల్యు) బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది.

పింఛనుదారుడు మృతిచెందిన తర్వాత కుటుంబ పింఛను దరఖాస్తును పరిష్కరించడంలో ఏదైనా అసౌకర్యం ఎదురైనప్పుడు, ఆ కుటుంబ సభ్యుడు సంప్రదించవలసిన, నోడల్ ఆఫీసర్ పేరు మరియు వారిని సంప్రదించడానికి అవసరమైన వివరాలను బ్యాంకు వెబ్-సైట్ లో ప్రముఖంగా పొందుపరచాలని కూడా ఆ ప్రకటనలో ఆదేశించారు. దీనితో పాటు, కుటుంబ పింఛను కేసుల మంజూరు పురోగతిపై ఆరు నెలలకు ఒకసారి నిర్ణీత విధానంలో పింఛను విభాగానికి ఒక నివేదిక సమర్పించవలసి ఉంటుంది.

పింఛనుదారులు, వయోవృద్ధులు మరియు వారి కుటుంబాల ప్రయోజనాల కోసం, ఇటీవల పింఛన్ల శాఖ చేపట్టిన ఇటువంటి అనేక వినూత్న సంస్కరణల్లో, ప్రస్తుత సంస్కరణ ఒక భాగంగా మనం గుర్తు చేసుకోవచ్చు.

పరిపాలనా సౌలభ్యం కోసమే సమీకృత జిల్లా కార్యాలయాలు

సిద్దిపేట, జూన్ 19: : రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసమే సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాల నిర్మాణం చేపట్టామని ఆర్థిక మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. సిద్దిపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రారంభ ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటుతో ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరిగిందన్నారు. 70 ఏండ్లలో జరగని అభివృద్ధిని ఏడేండ్లలో చేసి చూపించామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని అన్ని కొత్త జిల్లాల్లో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజల చెంతకే పాలన తెచ్చేలా, పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలతో పాటు కొత్త డివిజన్‌లు, మండలాలు, మున్సిపాలిటీలు ఏర్పాటు చేశామని మంత్రి స్పష్టం చేశారు.

ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సీఎం కేసీఆర్ పర్యటన ఉంటుందని హరీష్ రావు పేర్కొన్నారు. ఉ. 11 గంటలకు సిద్దిపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం సిద్దిపేట శివారులో నిర్మించిన పోలీసు కమిషనరేట్ కార్యాలయం, ఆ వెంటనే సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంను కేసీఆర్ ప్రారంభించనున్నారు. అక్కడి కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం సమావేశం కానున్నారు.

ప్రభుత్వ లాంఛనాలతో మిల్కా సింగ్ అంత్యక్రియలు : పంజాబ్ సీఎం

చండీఘడ్, జూన్ 19:: భారత మేటి స్ప్రింటర్ మిల్కా సింగ్ శుక్రవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. అథ్లెటిక్స్ రంగంలో భారత కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మిల్కాకు వివిధ రంగాల ప్రముఖులు ఘన నివాళులు అర్పిస్తున్నారు. మిల్కా అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్నట్లు పంజాబ్ సీఎం కెప్టెన్ అమరీందర్ సింగ్ తెలిపారు. పంజాబ్‌లో ఒక రోజు సెలవు దినంగా ప్రకటించనున్నారు. గొప్ప క్రీడాకారుడిని కోల్పోయామని, ఇది మనకు ఎంతో నష్టాన్ని మిగిల్చిందని, నేటి తరం యువత ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుంటుందని కెప్టెన్ అమరీందర్ తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో మిల్కా సింగ్ చైర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చెప్పారు. సౌతాంప్టన్‌లో వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఆడుతున్న భారత జట్టు ఆటగాళ్లు మిల్కా మృతికి నివాళిగా నల్లబ్యాండ్లు ధరించారు

తల్లిదండ్రులను హత్య చేసిన ఇంటర్ విద్యార్థి

కోల్‌కతా, జూన్ 19:: తల్లిదండ్రులు సహా నలుగురు కుటుంబ సభ్యులను ఓ ఇంటర్ విద్యార్థి అత్యంత దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన ఫిబ్రవరి 17వ తేదీన చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగు చూసింది. బెంగాల్ మాల్దాలోని షేక్‌ప్పియర్ ప్రాంతంలో నివసించే జావేద్ అలీ కుటుంబానికి తన చిన్న కుమారుడు ఆసిఫ్ మహ్మద్ కాలయముడుగా మారాడు. తల్లిదండ్రులు, సోదరితో పాటు 62 ఏండ్ల వృద్ధురాలిని ఆసిఫ్ ఫిబ్రవరి 17న హత్య చేశాడు. ఆ తర్వాత సొంత ఇంటి ఆవరణలోనే నలుగురు మృతదేహాలను పూడ్చిపెట్టాడు.

ఆసిఫ్ దాడి నుంచి తప్పించుకున్న అతని సోదరుడు రాహుల్ షేక్ భయంతో నోరు విప్పకపోవడంతో ఇంతకాలం ఈ విషయం బయటకు రాలేదు. ఆసిఫ్ చేసిన హత్యలను ఎలాగైనా బయట పెట్టాలనుకున్న షేక్.. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మొదట రాహుల్ చెప్పిన విషయాలపై పోలీసులు సందేహం వ్యక్తం చేసినప్పటికీ, ఆసిఫ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. ఆసిఫ్ నిత్యం డబ్బుల కోసం తన తండ్రి జావేద్‌ను వేధించేవాడని స్థానికులు పేర్కొన్నారు.

ఇరాన్ కొత్త అధ్యక్షుడిగా ఇబ్రహీం రైసి !

టెహ్రాన్, జూన్ 19:: ఇరాన్ కొత్త అధ్యక్షుడిగా ఇబ్రహీం రైసి బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నది. జూన్ 18వ తేదీన జరిగిన దేశాధ్యక్ష ఎన్నికల్లో ఆయన లీడింగ్‌లో ఉన్నారు. అత్యంత టైటిగా సాగుతున్న కౌంటింగ్‌లో.. మరో ముగ్గురు నేతలపై ఆయన ఆధిప్యం కొనసాగుతున్నది. గతంలో ఇరాన్ అత్యున్నత న్యాయమూర్తిగా చేశారు. సాంప్రదాయ విలువలకు ఆయన అధిక ప్రాధాన్యం ఇస్తారు. ఇరాన్‌లో దేశాధ్యక్షుడిని అధికారిక ర్యాంకింగ్‌లో రెండవ వ్యక్తిగా పరిగణిస్తారు. ఇరాన్ సుప్రీం నేత ఆ దేశానికి ప్రథమ వ్యక్తి. కానీ స్వదేశీ, విదేశీ విధానాల్లో అధ్యక్షుడికి కీలక పాత్ర ఉంటుంది. అయితే అన్ని విషయాలపై సుప్రీం నేత అయోతుల్లా అలీ ఖమేనీదే తుది తీర్పు ఉంటుంది. ఇప్పటి వరకు 2.86 కోట్ల ఓట్లను లెక్కించారు. దాంట్లో 1.78 కోట్ల ఓట్లతో రైసి లీడింగ్‌లో ఉన్నారు. 60 ఏళ్ల ఇబ్రహీం రైసి .. ప్రాసిక్యూటర్‌గా ఎక్కువ కాలం పనిచేశారు. 2019లో సుప్రీం చీఫ్‌గా ప్రకటించారు. గత అధ్యక్ష ఎన్నికల్లో రౌహనీ చేతిలో ఆయన ఓటమిపాలయ్యారు. అవినీతిపై పోరాటం చేస్తానని, దేశ ఆర్థిక సమస్యలను రూపమాపనున్నట్లు రైసీ తెలిపారు.

టి .ఆర్. కె ట్రస్ట్ సేవలు పేదల కన్నీళ్లను తూడ్చే జాడలు

-జన హృదయం లో టి.ఆర్.కె ట్రస్ట్ సేవలు అజరామరం

-టి.ఆర్.కె ట్రస్ట్ సైన్యం.

36వ రోజుకు చేరుకున్న టిఆర్ కె ట్రస్టు సేవలు

రాజన్న సిరిసిల్ల, జూన్ 19(నేటినిజం ప్రతినిధి): కరోనా కట్టడికి రాష్ట్రప్రభుత్వం లాక్ డౌన్ విధించడంతో ఉపాధి లేక,తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్న వారికి టిఆర్ కే ట్రస్ట్ సేవలు 36వ రోజుకు చేరుకున్నాయి నిలబడుతున్నారు .

కష్టకాలంలో అన్నదానం మహాదానం మహోన్నత కార్యక్రమం ప్రారంభించి, అన్నార్తుల ఆకలి తీర్చుతున్నారు. ఇందులో భాగంగా 36వ రోజు శనివారం పట్టణములోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులకు ఆహార ప్యాకెట్లు అందజేశారు. అలాగే కరోనా బారిన పడి హోమ్ ఐసోలేషన్ లో ఉన్న కుటుంబ సబ్యులకు ఆహార ప్యాకెట్లు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ డైరెక్టర్ మొట్టల మహేష్ కుమార్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో అన్నార్తులు, నిరాశ్రయులు, నిరుపేదల ఆకలి తీర్చడమే టి అర్ కేట్రస్ట్ లక్ష్యమని, లాక్ డౌన్ ఎన్ని రోజులు ఉంటే అన్ని రోజులు టి.ఆర్ కే సేవలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. కరోనా సృష్టించిన ఈ విపత్తులో నిరుపేదలకు అన్నదాతాలుగా నిలుస్తామని అన్నారు.

అలాగే ప్రతి ఒక్కరూ లాక్ డౌన్ నియమ నిబంధనలు పాటిస్తూ,లాక్ డౌన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.ఆర్.కె ట్రస్ట్ సభ్యులు ముప్పిడి శ్రీధర్, వర్కింగ్ టీమ్, ఎంక్వైరీ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

దేశ భద్ర

అక్రమ చొరబాటుదారులు శరణార్థులు అవుతారా..!

(20 జూన్ 'ప్రపంచ శరణార్థుల దినం' సందర్భంగా)

అకారణంగా తమ తప్పు ఏమీ లేకున్న బలవంతంగా అమాయక ప్రజలు యుద్ధాలు, తీవ్ర సంక్షోభాలు, హింసాత్మక ఘటనలు లేదా ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా తమ స్వస్థలాలు వదిలి తాత్కాలిక ఆశ్రయాలను పొందడం అనాదిగా జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి 20 మంది ప్రజలు శరణార్థులుగా తమ నివాసాలు వదిలి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఇతర దేశాలు/ప్రాంతాలకు వలస వెళ్ళడం జరుగుతున్నది. 2018 గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 70.8 మిలియన్ల శరణార్థులు ఉన్నారని, వీరిలో 30 మిలియన్లు 18 ఏండ్ల లోపు వయస్సు ఉన్న వారే అని తెలుస్తున్నది. కుల, మత, జాతి, జాతీయత, సంస్థల్లో సభ్యత్వం, యుద్ధాలు, సంక్షోభాలు, ఇతర ప్రదేశాల్లో ఆశ్రయం కోరడం లాంటి కారణాలతో సాధారణ జనులు శరణార్థులుగా మారడం జరుగుతుంది. ఇలాంటి శరణార్థులు అనేక అవస్థలు పడుతూ, అమానవీయ దుర్భర జీవితాలను గడపడం మనందరం విన్నాం. శరణార్థులు విద్య, వైద్యం, కనీస అవసరాలు లాంటి వసతులకు బహుదూరంగా బతకడం గమనించిన ఐరాస 20 జూన్ 2001న 50వ శరణార్థుల సదస్సు నిర్వహించడం జరిగింది. దానికి గుర్తుగా ప్రతి ఏట 20 జూన్ రోజున 'ప్రపంచ శరణార్థుల దినం' పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. ఎలాంటి శరణార్థులకైనా కనీస మానవ హక్కులను కల్పిస్తూ ఆరోగ్య భద్రత, పోషకాహార సరఫరా, పిల్లలకు విద్య, మానసిక ఆరోగ్యం లాంటి వసతులను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ మరియు ప్రజల కనీస కర్తవ్యంగా తీసుకోవాలి. 'యూయన్ రెఫ్యూజీ ఏజెన్సీ' ద్వారా వైద్య ఆరోగ్య భద్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, మానసిక ఆరోగ్యం, గౌరవ జీవనోపాధి, సంపూర్ణ రక్షణ, జీవన ప్రమాణాల పెంపుదల మరియు విద్యా వసతులను సహానుభూతితో కల్పిస్తూ, వారి మానవ హక్కులకు భంగం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ప్రపంచ శరణార్థుల దినం-2021 నినాదంగా 'సమైక్యంతో ఆరోగ్య రక్షణ సాధిస్తూ, విద్య నేర్చుకుంటూ, భవిష్యత్తులో వెలుగులు నింపుదాం (టుగెదర్ వి హీల్, లెర్న్ అండ్ షైన్)' అనే అంశాన్ని తీసుకొని అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. కోవిడ్-19 విపత్తులో శరణార్థులకు కూడా ఆరోగ్య రక్షణ (టీకాలు, ఔషధాలు, మానసిక చేయూత) కల్పించడం జరగాలి. వీరిని నిర్లక్ష్యం చేసిన ఎడల కరోనా వ్యాప్తి పెరిగే ప్రమాదం ఉంటుందని గమనించాలి. శరణార్థుల పిల్లలకు సరైన విద్యా వసతులు కల్పించడం, వారి భవితను నిర్మించే యజ్ఞంలో పాలు పంచుకోవడం జరగాలి. ప్రపంచ శరణార్థుల దినం వేదికగా శరణార్థుల పిల్లలకు పలు వినోద కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, ఆటల పోటీలు, ఆత్మవిశ్వాసం నింపే సదస్సులు, వారి సమస్యల పట్ల విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. శరణార్థులను మానవీయ కోణంలో చూస్తూ జనజీవన స్రవంతిలో కలిసేలా చర్యలు తీసుకోవడం, వారి సమగ్రాభివృద్ధికి దోహదపడడం జరగాలని ఐరాస లక్ష్యంగా పెట్టుకుంది. శరణార్థులను దేశ/ప్రాంతం నుంచి బహిష్కరించడం చేయకుండా ఆ వర్గాలకు కనీస పని, గృహ వసతి, విద్య, వైద్యం, మానవ హక్కులు, స్వేచ్ఛ లాంటివి కల్పించాలి.

భారతదేశ ప్రభుత్వం శ్రీలంక తమిళులు, 1947-దేశ విభజన బాధితులు, భారత పునాదులు కలిగిన మైనారిటీలు మరియు 1971 బంగ్లాదేశ్ మారణహోమ బాధితులను చట్టరీత్య శరణార్థులుగా అంగీకరించడం జరిగింది. భారతదేశ పునాదులు కలిగిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు లాంటి వారిని కూడా శరణార్థులుగా భావిస్తున్నారు. ఇండియాకు వలసల ద్వారా చేరిన విదేశీయులు తమ దేశానికి తిరిగి వెళ్ళకుండా చట్టవ్యతిరేకంగా అక్రమ వలసదారులుగా మన దేశంలోనే తిష్ట వేయడం జరుగుతున్నది. వీరిని చట్టవ్యతిరేక శరణార్థులుగా గుర్తిస్తున్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపుర, మేఘాలయ ప్రాంతాల్లో 11.3 మిలియన్ల బంగ్లాదేశీ హిందువులు ఇండియాలో శరణార్థులుగా చేరారని తెలుస్తున్నది. ప్రతి ఏటా 5,000 హిందువులు పాకిస్థాన్ నుంచి శరణార్థులుగా ఇండియా చేరుతున్నారని, 1950-2020 మధ్య కాలంలో 3.5 లక్షల పాకిస్థాన్ హిందువులు ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ మరియు హర్యానా ప్రాంతాలకు చేరి జీవిస్తున్నారని అంచనా. గత దశాబ్దకాలంలో 99 శాతం ఆఫ్ఘనిస్థాన్ హిందూ మరియు సిక్కులు భారత్‌కు శరణార్థులుగా చేరడం జరిగింది. 2020-2050 మధ్యకాలంలో ఏడాదికి 6.9 మిలియన్ల బంగ్లాదేశీయులు ఇండియాకు అక్రమ వలసదారులుగా వస్తారని అంచనా వేస్తున్నారు. ఇటీవల మయన్మార్‌లో జరిగిన మిలిటరీ దాడితో చట్టవ్యతిరేకంగా అధిక సంఖ్యలో అక్రమ వలసదారులు చేరుతున్నారని తెలుస్తున్నది. పొరుగు దేశాల నుంచి అక్రమ వలసలు అరికట్టే నిర్దిష్ట చట్టాలు నేటికీ లేకపోవడం విచారకరం. ఇటీవల కేంద్రప్రభుత్వ తీసుకు వచ్చిన 'సిటిజెన్ అమెండ్మెంట్ ఆక్ట్, సిఏఏ' కూడా విదేశీ అక్రమ వలసలను అరికట్ట లేక పోయిందని తెలుస్తున్నది. భారత ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కఠిన పౌరసత్వ చట్టం తీసుకువచ్చి ఇరుగు పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, మయన్మార్ లాంటి దేశాల నుంచి అక్రమ వలసలను నిర్దాక్షిణ్యంగా అరికట్టని యెడల భారత దేశంలో జనాభా విస్ఫోటనం జరిగి పేదరికం, అశాంతి పెరుగుతాయని గమనించాలి.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

మమత సర్కారుపై కలకత్తా హైకోర్టు మండిపాటు

కోల్‌కతా, జూన్ 19:: పశ్చిమ బెంగాల్‌లో శాసనసభ ఎన్నికల అనంతరం జరిగిన హింసాకాండపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. హింస చెలరేగినప్పటికీ పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిం చడంపైనా, ఫిర్యాదులు వచ్చినా కేసులు నమోదు చేయకపోవడంపైనా మండిప డింది. అంతేగాక ఈ హింసాకాండపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కోరింది.

ఎన్నికల అనంతరం జరిగిన హింసాకాండ ఏదో ఒక ప్రాంతానికి పరిమితం కాలేదని, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో హింస చోటుచేసుకుందని కలకత్తా హైకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనం పేర్కొన్నది. రాష్ట్ర ప్రజలు ఆస్తి నష్టం, ప్రాణ నష్టం ముప్పును ఎదుర్కొంటుండటాన్ని తీవ్రంగా పరిగణించాలంది. బెంగాల్‌ను తనకు నచ్చిన దారిలో వెళ్లడానికి అనుమతించరాదని పేర్కొన్నది. కోర్టు ఆదేశించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని గుర్తుచేసింది.

ఎన్నికల అనంతరం జరిగిన హింసాకాండపై దర్యాప్తు చేసేందుకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేసే కమిటీకి అవసరమైన సదుపాయాలు కల్పించాలని పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ కమిటీకి ఏమైనా అడ్డంకులు సృష్టిస్తే కోర్టు ధిక్కారం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక చేసింది.

బీబీనగర్ ఎయిమ్స్‌లో హెల్త్ అండ్ హ్యాపీనెస్ క్లినిక్ ప్రారంభం

యాదాద్రి భువనగిరి,జూన్ 19:: ప్రజలకు మానసిక ఆరోగ్య సేవలను అందించేందుకు అదేవిధంగా వ్యక్తిగత, కుటుంబ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి బీబీనగర్ ఎయిమ్స్‌లోని కమ్యూనిటీ మెడిసిన్ అండ్ ఫ్యామిలీ మెడిసిన్ విభాగం శనివారం తన ప్రాంగణంలో హెల్త్ అండ్ హ్యాపీనెస్ క్లినిక్‌ను ప్రారంభించింది. క్లినిక్ ప్రారంభం అనంతరం ఎంపీ డాక్టర్ బండా ప్రకాశ్ మాట్లాడుతూ.. హెల్త్ అండ్ హ్యాపీనెస్ క్లినిక్ ఏర్పాటు చేయడంపై ఎయిమ్స్ ను ఆయన ప్రశంసించారు. ప్రస్తుత కొవిడ్-19 మహమ్మారి పరిస్థితుల్లో ప్రజల్లో ఆందోళన, నిరాశ పెరిగిందన్నారు. మహమ్మారి వల్ల కలిగే ఆందోళన నుండి ఉపశమనం పొందడానికి ప్రజలకు ఈ క్లినిక్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ఎయిమ్స్ ఈడీ డాక్టర్ వికాస్ భాటియా మాట్లాడుతూ.. హెల్త్ అండ్ హ్యాపినెస్ క్లినిక్ ధ్యానం, యోగా సేవలు, మైండ్‌ఫుల్‌నెస్, రిఫరల్స్, వ్యక్తి లేదా కుటుంబం మానసిక ఆరోగ్యంపై కౌన్సిలింగ్, కన్సల్టింగ్ వంటి సమగ్ర సేవలను అందిస్తుందన్నారు. ఆత్మహత్య నివారణకు గాను సేవలు అందించేందుకు 24 గంటల హెల్ప్‌లైన్‌తో పాటు మ్యూజిక్ థెరపీ, సానుకూల మానసిక ఆరోగ్యం, ఒత్తిడి, ఆందోళన, నిరాశకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆందోళన, నిరాశను ఎదుర్కొంటే కౌన్సిలింగ్ తీసుకునేందుకు ప్రజలు వెనుకాడవద్దన్నారు. ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు జూన్ 21 న ఎయిమ్స్ ప్రాంగణంలో కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఏపీలో మెగా వ్యాక్సినేషన్ డ్రైవ్.. ఒక్కరోజే 10 లక్షల మందికి టీకా

అమరావతి, జూన్ 19:ఏపీలో వ్యాక్సిన్ పంపిణీ శరవేగంగా కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం ప్రత్యేక టీకా డ్రైవ్ చేపట్టనున్నారు. కేవలం ఒక్క రోజులోనే 8 నుంచి 10 లక్షల డోసులను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ముందస్తుగా 14 లక్షల డోసుల వ్యాక్సిన్లను వివిధ జిల్లాలకు సరఫరా చేశారు. అత్యధిక మందికి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఒక్కరోజులోనే 6 లక్షల వ్యాక్సిన్లు వేసి రికార్డు సృష్టించింది. ఇక, ఆదివారం 10 లక్షల డోసుల వ్యాక్సిన్? వేసి మరో రికార్డును సొంతం చేసుకోవాలని ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రత్యేక టీకా డ్రైవ్ క్యాంపెయిన్ లో 45 ఏళ్లు పైబడిన వారితో పాటు అయిదేళ్లలోపు పిల్లలు కలిగిన తల్లులకు టీకా వేయనున్నారు. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 1,22,83479 మందికి టీకా వేశారు. వారిలో 26,41,000 మందికి రెండు డోసులు, 71 లక్షల మంది ఒక డోసు ఇచ్చారు. జూన్ నెలకు సంబంధించి 2,66,000 మందికి కొవాగ్జిన్, 2,10,000 మంది కొవిషీల్డ్ సెకండ్ డోసు వేయాల్సి ఉంది. 5,29,000 మంది అయిదేళ్లలోపు పిల్లలు కలిగిన తల్లులకు మొదటి డోసు వేశామన్నారు.

మానవత్వం చాటుకున్న తాహసిల్దార్...

వికలాంగుని ఇంటివద్దే భూ రిజిస్ట్రేషన్...పాస్ బుక్ అందజేత

రాజన్న సిరిసిల్ల, జూన్ 19(నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కొండ రాజశేఖర్ గౌడ్ (35) అనే గీత కార్మికుడు తన తల్లి భారతమ్మ పేరిట ఉన్న భూమిని వేములవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 6 నెలల క్రితం రిజిస్ట్రేషన్ చేయించుకోగా జామబంది జరగకపోవడంతో రాజశేఖర్ ప్రమాదవశాత్తు గత 6 నెలల క్రితం తాటిచేట్టు పైనుండి పడి తీవ్రగాయాలు కాగా తలకు తీవ్ర గాయాలు కావడంతో పాటు కాళ్లు చేతులు కూడా చతికిల పడిపోయి మంచానికి పరిమితం అయ్యాడు, దీంతో తాహసిల్దార్ కార్యాలయం కి వెళ్లి భూమి రిజిస్ట్రేషన్ మూటె షన్ చేయించుకొనే పరిస్థితి లేకపోవడంతో విషయం తెలుసుకున్న చందుర్తి తాసిల్దార్ ధర్పల్లి నరేష్ శనివారం బండపల్లి గ్రామానికి వెళ్లి తన తల్లి పేరిట ఉన్న 3 ఎకరాల 6 గుంటల వ్యవసాయ భూమిని మూటెషన్ చేశారు, దీంతో రాజశేఖర్ కు సంబంధించిన పట్టాదార్ పాస్ బుక్ కాపీని తాసిల్దార్ ఇంటి వద్దనే రాజశేఖర్ కు అందజేశారు, గ్రామస్తుల కోరికమేరకు తహసీల్దార్ నరేష్ బండపల్లి గ్రామానికి వచ్చి బాధితునికి ఇంటివద్ద నే మ్యూటెషన్ చేసి పాస్ బుక్ కాపీని అందజేయడం పట్లు తాసిల్దార్ ను గ్రామస్తులు అభినందించారు, ఈ సందర్భంగా తాసిల్దార్ నరేష్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటూ కార్యాలయానికి వచ్చే పరిస్థితి లేనివారికి ఇంటికి వచ్చి రిజిస్ట్రేషన్లు చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ధరణి ఆపరేటర్ మార్త సాయి పాల్గొన్నారు,

రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా యాచకులకు పండ్లు, మాస్కులు పంపిణీ

రాజన్న సిరిసిల్ల, జూన్ 19(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వరి ఆలయం ముందు ఉన్నటువంటి యాచకులకు మాస్కును పండ్లను పంపిణీ చేసిన టి పి సి సి కార్యదర్శి వేములవాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ కాబోయే ప్రధాని అని ఆయన కొనియాడారు పది సంవత్సరాల క్రితమే రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేవాడు అని కానీ పెద్దలు మన్మోహన్ సింగ్ ఆ బాధ్యతలు అప్పజెప్పి సోనియా గాంధీ రాహుల్ గాంధీ అని ఆయన అన్నారు ఇప్పుడు దేశ ప్రజలందరూ రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ప్రజలందరూ చూస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్ నాయకులు లింగంపల్లి కిరణ్ కనికరపు రాకేష్, నాగుల రాము గౌడ్, వస్తాదు కృష్ణ, దాడి మల్లేశం, యువన్, మర్రి పెల్లి రాజు, ప్రకాష్, మే0డే రాజు తదితరులు ఉన్నారు

పారిశుద్ధ్య కార్మికులకు మైత్రి ఫౌండేషన్ నిత్యావసరాల పంపిణీ

సంగారెడ్డి, జూన్ 19:: అక్షయపాత్ర ఫౌండేషన్ సహకారంతో సంగారెడ్డికి చెందిన మైత్రి ఫౌండేషన్ పారిశుద్ధ్య కార్మికులకు శనివారం నిత్యావసర సరుకులను పంపిణీ చేసింది. గుమ్మడిదాల మండలం కేంద్రంతో పాటు వీరన్నగూడెం, ఇతర గ్రామ పంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన వస్తువులను అందజేసింది. శుక్రవారం సైతం అన్నారం, దోమడుగు, గుమ్మడిదాలలో పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసింది. మైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సీహెచ్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. లాక్ డౌన్ కాలంలోనూ పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను నిర్వర్తించడం ద్వారా సమాజానికి గొప్ప సేవ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెర్వో చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్ఐ విజయ్‌కృష్ణ, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఉప సర్పంచ్

రాజన్న సిరిసిల్ల, జూన్ 19(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో దాసరి లక్ష్మి భర్త మల్లయ్య కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 15000 చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఆ గ్రామ ఉపసర్పంచ్ తాడెం శ్రీనివాస్ ,టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మెడికల్ రాజిరెడ్డి అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం అనునిత్యం పేదల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు.బాధితుడి కుటుంబ సభ్యులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కు తెలియజేస్తూ అలాగే మంజూరుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు, సర్పంచ్ రామ్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రవీణ్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కట్ట ఎల్లయ్య గౌడ్ మాజీ వార్డు సభ్యులు తాడెం లచ్చయ్య గుండెల్లి రాజు దవనపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

హుజురాబాద్ బై ఎలక్షన్ లో కమలం వికసించడం ఖాయం

–తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని కేసీఆర్ ఒవైసీ కి తాకట్టు పెట్టారు

–ఈటలను కలిసిన బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు

రాజన్న సిరిసిల్ల, జూన్ 19(నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా జరగనున్న హుజురాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధిస్తుందని, కమలం వికసిస్తుందని, తెలంగాణ లో 2023లో అధికారం దిశగా అడుగులు వేయడానికి రెఫరెండం గా నిలువబోతుందని ×బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జమాల్×, ×జిల్లా అధికార ప్రతినిధి మిర్జా అసదుల్లా బేగ్× అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి పదాధికారుల సమావేశానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేశ్ తో కలిసి తరలివెళ్లారు. హుజురాబాద్ లో ఇటీవల రాజీనామా చేసిన మాజీ మంత్రి ఈటల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏది ఏమైనా బిజెపి గెలుపు ను ఏ శక్తి అడ్డుకోలేదన్నారు. ఈటల ప్రజల మనిషి అని, ప్రజల గుండెల్లో సుస్థిరమయిన స్థానాన్ని సంపాదించుకున్న ప్రజానేత అని ఆయన నియోజకవర్గానికి అలుపెరుగకుండా అభివృద్ధి పథంలో తీసుకెళ్లారన్నారు. 2023లో తెలంగాణ లో అధికార మార్పు జరగడం ఖాయమని, ఇందుకోసం హుజురాబాద్ లో గెలుపే మొదటి అడుగు అని జోస్యం చెప్పారు. సబ్బండ వర్గాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమన్నారు. తెలంగాణ లో కారు స్టీరింగ్ ఒవైసీ సోదరుల చేతిలో ఉందని, నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మ గౌరవాన్ని కేసీఆర్ దారుస్సలాంలో తాకట్టు పెట్టారని ఆరోపించారు. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని కేసీఆర్ 7సంవత్సరాలుగా కాలయాపన చేశారని విమర్శించారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధి కేవలం బిజెపి తోనే సాధ్యమన్నారు. ఇకనైనా టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈటలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సీఎం కేసీఆర్ పర్యటన ఏర్పాట్లు పూర్తి : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్ అర్బన్, జూన్ 19:: ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్ ఎండ్ బీ గెస్ట్ హౌస్‌లో మంత్రి ఎర్రబెల్లి, ప్రభుత్వ ఛీఫ్ విప్ వినయ్ భాస్కర్, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు శాసనసభ్యులు ఆరూరి రమేష్, నన్నపనేని నరేందర్, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ లతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు.

ఈనెల 21న సీఎం కేసీఆర్ వరంగల్ పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. సీఎం 21న ఉదయం 10:30 గంటలకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు భూమి పూజ, ఉదయం 11 గంటలకు కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవం,11: 45 గంటలకు నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవ కార్యక్రమాలో పాల్గొంటారని షెడ్యూల్ ను వివరించారు.

అనంతరం యాదాద్రికి బయలుదేరి వెళ్లనున్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా వున్నారని పేర్కొన్నారు.

లాక్‌డౌన్ ఉన్న కూడా ఏ రాష్ట్రంలో లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసామని తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్ ల కన్నా ఎంజీఎం లో మెరుగైన సేవలు అందించామని తెలిపారు. వైద్య పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వరంగల్ లో నూతనంగా నిర్మించబోయే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా 56 ఎకరాల 30 గుంటల్లో నిర్మిస్తున్నామని, 30 అంతస్తులతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నామని అయన వివరాలను వెల్లడించారు.జిల్లా లో జరుగుతున్న అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్, అర్బన్ రూరల్ జిల్లాలను వరంగల్, హన్మకొండ చారిత్రక నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అదే పేర్లతో కొనసాగించేందుకు వీలుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

హుజురాబాద్‌లో టీఆర్ఎస్ భారీ మెజార్టీ సాధించాలి

కరీంనగర్ జూన్ 18(నేటినిజం ప్రతినిధి): హుజురాబాద్ మండలంలోని 19 గ్రామాల్లో టీఆర్ఎస్ 90 శాతం మెజార్టీ ఓట్లు వచ్చే విధంగా కృషి చేయాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే, హుజురాబాద్ మండల రూరల్ గ్రామాల ఇంచార్జి వొడితెల సతీష్ కుమార్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగపూర్ గ్రామంలో టీఆర్ఎస్ మండల బాధ్యుల సమావేశం జరిగింది. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, సైదాపూర్ మండలాలకు చెందిన పలువురిని గ్రామాల్లో ఇంచార్జీలుగా నియమించారు.

ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలు, యువతకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న పథకాలను వివరించాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో ఉందని దాని వల్ల తెలంగాణలోని ఏ ఒక్కరికి న్యాయం జరగలేదన్నారు. ఈటల రాజేందర్ ఆస్తుల రక్షణ కోసమే బీజేపీలో చేరారు. అతడివల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదన్నారు.

కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం. సుధీర్ కుమార్, జడ్పీటీసీ పడిదం బక్కరెడ్డి, ఎంపీపీ ఇరుమల్ల రాణి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, ఎడవెల్లి కొండల్ రెడ్డి, సరబుడ్ల ప్రభాకర్ రెడ్డి, బిల్ల వెంకట్ రెడ్డి, శ్రీపతి రవీందర్ గౌడ్, పొలం పల్లి శ్రీనివాస్ రెడ్డి, నగేష్, సురేందర్ రెడ్డి, తొగరు భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సీవో సదస్సుకు అజిత్ దోవల్

న్యూఢిల్లీ, జూన్ 19:తజకిస్థాన్‌లో వచ్చేవారం జరిగే షాంఘై సహకార సంఘం (ఎస్ఆర్) సమావేశంలో భారత జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ పాల్గొననున్నారు. ఇతర దేశాల జాతీయ భద్రతా సలహాదారులు కూడా జూన్ 23, 24 తేదీల్లో జరిగే సమావేశాల్లో వ్యక్తిగతంగా హాజరవుతారు. కొవిడ్-19 నిబంధనల మేరకు ఈ సమావేశాలు జరుగుతాయి. ఈ సదస్సులో పాకిస్థాన్ ఎన్ఎస్ఏ మొయీద్ యూసఫ్ కూడా పాల్గొంటారు.

అయితే, ఈ సదస్సు సందర్భంగా భారత్, పాకిస్థాన్ ఎన్ఎస్ఏలు ద్వైపాక్షిక చర్చలు జరుపుతారా లేదా అనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. 2003 నాటి కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉండాలని భారత్, పాక్ సైన్యాలు ఈ ఏడాది ఫిబ్రవరిలో అంగీకారానికి వచ్చాయి. దీంతో నియంత్రణ రేఖ వెంబడి జమ్ము-కశ్మీర్‌లో కాల్పులకు తెరపడింది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల ఎన్ఎస్ఏలు సమావేశమవుతారా? అనే విషయంలో ఆసక్తి నెలకొంది.

అయితే, మార్చి, ఏప్రిల్ నెలల్లో భారత విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్, పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఎస్ఎం ఖురేషీ ఒకే చోట కలిసిన సందర్భాలు వచ్చాయి. కానీ వారిద్దరూ కలిసి చర్చలు జరపలేదు. మార్చిలో తజకిస్థాన్‌లోని దుషాంబేలో 'హార్ట్ ఆఫ్ ఆసియా' మీట్‌లో, ఏప్రిల్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరిగిన సమావేశాల్లో పాల్గొన్నారు. కానీ వారి మధ్య ద్వైపాక్షిక భేటీ జరుగలేదు. షాంఘై సహకార సంఘంలో భారత్, రష్యా, చైనా, పాకిస్థాన్, కజకిస్థాన్, కిర్గిజ్‌స్థాన్, తజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్ ఉన్నాయి.

ఏపీలో కొత్తగా 5,674 కరోనా కేసులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గడిచిన 24 గంటల్లో కొత్తగా 5,674 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కాగా కొవిడ్-19తో 45 మంది మరణించారు. 8,014 మంది వ్యాధి నుంచి పూర్తిగా కోలుకున్నారు. తాజా కేసులతో కలుపుకుని ఏపీలో కరోనా పాటిజివ్ కేసుల సంఖ్య 18,44,917కి చేరింది. వీటిలో యాక్టివ్ కేసుల సంఖ్య 65,244గా ఉంది.

జిల్లాల వారీగా నమోదైన కరో